సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గురువారం | 12 సెప్టెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 282
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ నవమి సా.6.12, మూల సా.6.02, వర్జ్యం సా.4.24 నుంచి 6.02 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.54 నుంచి 10.42 వరకు తిరిగి మ.2.44 నుంచి 3.32 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్



- 398 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 24 వేల పాయింట్ల వద్ద ముగిసిన నిఫ్టీ
- నష్టాల్లో ముగిసిన టాటా స్టీల్స్, రిలయన్స్, మహీంద్రా, విప్రో స్టాక్స్

5లో

## లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కస్టడీ పొడిగింపు



- సెప్టెంబర్ 25 వరకు పొడిగించిన ట్రయల్ కోర్టు

లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కస్టడీని ట్రయల్ కోర్టు పొడిగించింది. సెప్టెంబర్ 25 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది.

6లో

## పాకిస్తాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం



- వణికిన ఉత్తర భారత్

దాయాది దేశం పాకిస్తాన్లో భూకంపం సంభవించింది. బుధవారం మధ్యాహ్నం 12:58 గంటలకు రిక్టర్ స్కేల్పై 5.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. పంజాబ్ ప్రావిన్స్లోని నైరుతి భాగంలో డేరా ఘాజీ ఖాన్ ప్రాంతానికి సమీపంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని వాతావరణ శాఖను ఉటంకిస్తూ స్థానిక మీడియా నివేదించింది.

6లో

## ఎలక్ట్రానిక్స్ రంగంలో
# 60 లక్షల ఉద్యోగాలు



6లో

### దేశీయంగా చిప్స్ తయారీపై భారత్ ఫోకస్

- సెమీ కండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు
- భారత్ విధానాల వల్ల లక్షన్నర కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ

ప్రపంచంలోని ప్రతి ఎలక్ట్రానిక్ డివైస్ లో భారత్‌లో తయారు చేసిన చిప్ ఉండాలనేది తమ ఆకాంక్ష అని, దేశంలోనే 100 శాతం ఎలక్ట్రానిక్ తయారీ జరగాలన్నదే తమ కల అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు.

## రిజిష్ట్రేషన్ శాఖ ప్రజాహిత
# నిర్ణయాలు





7లో

- ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు
- కార్డ్ ప్రైమ్ 2.0 విధానం రద్దు
- సచివాలయాల్లో రిజిష్ట్రేషన్లు రద్దు
- సబ్ రిజిష్ట్రార్ కార్యాలయాల్లో దర్బార్ విధానానికి స్వస్తి
- మళ్ళీ నాసిక్ స్టాంపులు

## వ్యతిరేక శక్తులకు అండగా
# నిలుస్తున్నారు

### రాహుల్‌కు అదో అలవాటుగా మారింది

- ప్రాంతీయవాదం, మతం, భాష పరంగా చీలికలకు ఆజ్యం పోస్తున్నారు
- దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు
- బీజేపీ ఉన్నంత కాలం వరకు రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు : అమిత్ షా

అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై మండిపడ్డారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మీ కష్టాలు చూసాను

### ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత తీసుకుంటాను



2లో

వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు.

- పంట నష్టం ఎకరాకు రూ. 10 వేలు అందిస్తాం... వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి అండగా ఉంటాం
- కొల్లేరు ప్రాంతంలో వరద నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన చంద్రబాబునాయుడు


## పరిహారం ప్రహసనం
# కాకుండా చర్యలు

- రైతుకు తక్షణ సాయం అందించేందుకు డిజిటల్ అప్లికేషన్
- దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పెట్టుబడి రాయితీలో డిజిటల్ సేవలు
- రైతుకు న్యాయం చేసేందుకే తక్షణ సాయమన్న మంత్రి అచ్చెన్నాయుడు



2లో

## అమెరికాను కనిపెట్టింది
# మనవాళ్లే



6లో

- మధ్యప్రదేశ్ విద్యాశాఖ మంత్రి సంచలన వ్యాఖ్యలు
- విద్యార్థులకు తప్పుడు చరిత్ర బోధించారు
- బర్కతుల్లా విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో ఇందర్ సింగ్ పర్మార్

## అంతా ఇంతే!




ఇలా యుద్ధం చేస్తేనే ప్రతిపక్షాలు దారి కొస్తాయేమో సార్

## వరద ప్రాంతాల్లో కేంద్ర
# బృందం పర్యటన




2లో

- రైతుకు తక్షణ సాయం అందించేందుకు డిజిటల్ అప్లికేషన్
- దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పెట్టుబడి రాయితీలో డిజిటల్ సేవలు
- రైతుకు న్యాయం చేసేందుకే తక్షణ సాయమన్న మంత్రి అచ్చెన్నాయుడు
- వ్యవసాయ, ఉద్యాన పంట నష్టం కింద 381.75 కోట్లు అంచనా

## 70 ఏళ్లు పైబడిన వారికీ
# ఆయుష్మాన్ భారత్

- కేంద్ర కేబినెట్ నిర్ణయం
- తాజా నిర్ణయంతో 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి
- సామాజిక, ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స
- ఇప్పటికే లబ్ధి పొందుతున్న వారికి అదనంగా మరో రూ.5 లక్షలు బీమా

కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోని 70 ఏళ్లు, ఆ పైబడిన వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.



6లో

## ఆసియా-పసిఫిక్ ఛైర్మన్‌గా
# రామ్మోహన్ నాయుడు

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న 40 సభ్య దేశాల ప్రతినిధులు
- సింగపూర్ ప్రతిపాదనకు మద్దతు ప్రకటించిన భూటాన్
- దేశం తరపున దక్కిన గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తా
- విమానయానాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకువస్తా : రామ్మోహన్ నాయుడు

దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్‌లో సభ్య దేశాల ఛైర్మన్ ఎన్నిక బుధవారం నిర్వహించారు.




6లో

## జగన్‌కి ఊరట.. పాస్ పోర్ట్ రెన్యూవల్‌లో సానుకూలంగా తీర్పు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మాజీ సీఎం, వైసీపీ చీఫ్ జగన్ కు ఏపీ హైకోర్టు ఊరట కల్పించింది. పాస్ పోర్ట్ రెన్యూవల్ విషయంలో జగన్ కు అనుకూలంగా తీర్పు వెలువరించింది. ఆయన పాస్ పోర్టును రెన్యూవల్ చేయాలని అధికారులను ఆదేశించింది. అంతేకాదు, రెన్యూవల్ టైమ్ ను ఐదేళ్లకు పొడిగిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. దీంతో జగన్ విదేశీ పర్యటనకు అడ్డు తొలగినట్లైంది. ఏపీలో అధికారం కోల్పోయాక జగన్ కు అప్పటి వరకున్న డిప్లొమాటిక్ పాస్ పోర్ట్ నిబంధనల మేరకు రద్దయింది. దీంతో జనరల్ పాస్ పోర్ట్ కోసం ఆయన దరఖాస్తు చేసుకోగా.. ఐదేళ్ల జనరల్ పాస్ పోర్ట్ ఇవ్వాలని హైదరాబాద్ లోని సీబీఐ కోర్టు ఆదేశించింది. అయితే, విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు జగన్ పాస్ పోర్ట్ కాలపరిమితిని ఏడాదికి కుదించడంతో పాటు పలు షరతులు విధించింది. దీనిపై జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించగా.. ఐదేళ్ల గడువుతో జగన్ కు పాస్ పోర్ట్ జారీ చేయాలని తీర్పు చెప్పింది.




## తెలుగు రాష్ట్రాల్లో వరద నష్టంపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాకి నివేదిక


డిల్లీ: ఏపీ, తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ భారీ వర్షాలు, వరదల కారణంగా అనేక ప్రాంతాలు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలుగురాష్ట్రాల్లో పర్యటించి వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించారు. బుధవారం దిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలిసి ఆ నివేదికను అందజేశారు. ఈ మేరకు శివరాజ్‌సింగ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. త్వరలోనే కేంద్ర బృందాలు వరద ప్రాంతాలను పరిశీలిస్తాయని, కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందుతుందని పేర్కొన్నారు.



# మీ కష్టాలు చూసాను..

## ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత తీసుకుంటాను

**● పంట నష్టం ఎకరాకు రూ. 10 వేలు అందిస్తాం... వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి అండగా ఉంటాం ● పారదర్శకతతో, జవాబుదారీతనంతో ప్రతీ నష్టాన్ని సర్వే చేయిస్తాం ● ఇళ్ళు, ఉద్యానవన పంటలు,పశువులు నష్టాలపై ఈనెల 17వ తేదీలోగా సర్వే చేసి పరిహారం అందిస్తాం ● కొల్లేరు ప్రాంతంలో వరద నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో వరదల నష్టాన్ని బుధవారం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కలసి ఆడిటోరియం లో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం బాధితుల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల కారణంగా జరిగిన ప్రతీ నష్టాన్ని పారదర్శకతతో, జవాబుదారీతనంతో లెక్కిస్తామన్నారు. మీ కష్టాలను కళ్లారా చూశానని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. వరిపంట వేసిన రైతులు 70 రోజులు తర్వాత చేతికి పంట వచ్చే సమయంలో కోల్పోతే ఆరైతు భాధ వర్ణనాతీతమన్నారు. వరి పంట నష్టపోయిన రైతాంగానికి 2019 కి ముందు తాము హెక్టారుకు 16 వేల రూపాయలు పరిహారం అందించామని, గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిందన్నారు. అయితే తాము ఈసారి హెక్టారుకి పంటనష్టం రూ. 17 వేలు నుంచి రూ. 25 పెంచి అందిస్తామని రైతులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వరికి ఎకరాకు రూ. 10 వేలు పంటనష్ట పరిహారం ఇస్తామన్నారు. పంట సాగుచేసే వారిలో 70 శాతానికి పైగా కౌలు రైతులే ఉన్నారని, వారికి అండాగా ఉండేలా ఇన్ ఫుట్ సబ్సిడీని నేరుగా కౌలు రైతుల అక్కౌంట్ లోకి జమచేస్తామన్నారు. వ్యవసాయరంగం, ఉధ్యానరంగంలో వరదల కారణంగా నష్టపోయిన రైతులకు, పశువులు చనిపోయి, ఇళ్లుకూలి నష్టపోయిన ప్రతిఒక్కరికి ఈనెల 17వ తేదీలోవు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామన్నారు. భవిష్యత్తులో వరదలు, తూఫానులు వంటి వైపరీత్యాలను మరింత సమర్ధవంతంగా ఎదుర్కొనేలా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వరదలు మాపింగ్ చేస్తామన్నారు. పై ప్రాంతాలలో వరదలు దిగువ ప్రాంతాలలోకి వచ్చేలోగా ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే దిశగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని నష్టాలను నివారిస్తామన్నారు. కృష్ణానదిలో ఊహించని వరదవచ్చి నిన్నటికి 10 రోజులు అయిందని, గత ప్రభుత్వం తప్పిదాల వల్ల బుడమేరు ఇంతలా ఉప్పోంగి ప్రజలు కష్టాలపాలు అయ్యారన్నారు. ఎక్కడచూసినా బుడమేరు ఆక్రమణలు, మరోవైపు గత 5 ఏళ్ల వైసిపి పాలనలో డ్రైన్ల మరమ్మత్తులు చేపట్టకుండా, కాల్వలు త్రవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. బుడమేరు ఆధునీకరణకు గతంలో తాము అనుమతులు ఇస్తే రాజకీయ కారణాలతో వాటిని క్యాన్సిల్ చేసి బుడమేరు మొత్తం ఆక్రమణకు గురిచేసారన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. మరోవైపు 11 లక్షల 90 వేల క్యూసెక్కుల నీరు డిశ్చార్జి కేపాసిటీ ఉండేలా ప్రకాశం బ్యారేజిని 70 ఏళ్ల క్రితం నిర్మించబడిందన్నారు. ఆతర్వాత కాలంలో బ్యారేజీ ఎగువన ఎన్నో ప్రాజెక్టులు వచ్చాయని అయినా ఇంత భారీ స్థాయిలో వరద వచ్చిందంటే అది వాతావరణంలో వస్తున్న పెనుమార్పులకు కారణమన్నారు. బడుమేరులో 5 రోజులు ఇరిగేషన్ మంత్రి నిమ్మలరామానాయుడు అక్కడే వుండి గండ్లువూడ్చే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. కాబట్టే వరదను కంట్రోల్ చేయగలిగామన్నారు. అలాగే రాత్రింబవళ్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారథ ఎంతో కష్టపడ్డారన్నారు. వరద సహాయ చర్యల్లో కష్టపడిన ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. 11 లక్షల 40 వేల క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజికి వస్తుంటే 5 టన్నుల బరువుఉండే మూడు బోటులను ఒకదానికొకటి తాడు కట్టి వదిలారని దీనితో బ్యారేజి దెబ్బతినివుంటే లంక గ్రామ ప్రజల పరిస్థితి ఏమయ్యేదని అన్నారు. తమ హయాంలో రౌడీలు లేకుండా చేశామని రాయలసీమలో ముఠానాయకులు లేకుండా ఛేశామని అదే విధంగా మత విద్వేషాలు లేకుండా మెరుగైన పాలన అందించామన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాల్లో తనపై బాంబులతో దాడి చేసినా ప్రజల కోసం ప్రాణాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లామన్నారు. గత ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు రాష్ట్ర సంపాదన వడ్డీకి కూడా సరిపోని పరిస్థితిని తెచ్చారన్నారు. గోదావరి జిల్లాలు ఎప్పుడూ తమకు అండగా ఉన్నాయన్నారు. పోలవరం రాష్ట్రానికి ఒకవరమని ఆయన పేర్కొంటూ పోలవరం పూర్తయి నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రానికి కరువు అనేది ఉండదన్నారు. పోలవరం నిర్మాణానికి రూ. 12 వేల కోట్లు కేంద్రంతో ఒప్పించి విడుదల చేయించామన్నారు. త్వరలోనే పోలవరం పనులు ప్రారంభిస్తామన్నారు. చింతలపూడి లిఫ్టు పనులు పూర్తిచేసి రెండు జిల్లాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఒకప్పుడు హెలీకాప్టర్ ద్వారా రెస్క్యూచర్యలు చేయగా ఇప్పుడు డ్రోన్ ద్వారా చేస్తున్నామన్నారు. టెక్నాలజీలో ఎలాంటి మార్పులు వచ్చినా ఆ మార్పులను అందివుచ్చుకొని ముందుకు వెళ్లుతున్నామన్నారు.



ఏలూరుకు చంద్రబాబు వరాలు : తమ్మిలేరు వరద వల్ల ప్రతి సారి ముంపుకు గురై రాక పోకలకు ఇబ్బందిగా ఉన్నా శనివారపు పేట కాజ్ వే వద్ద రూ.15కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదం తెలిపారు. త్వరలో పనులు చేపడతామని చెప్పారు. పెదపాడు లోయర్ డ్రైన్లు రిపేరు చేస్తే ముంపు ప్రమాదం తప్పుతుందని అడిగారని అలాగే అన్ని డ్రైన్లు మరమ్మత్తులు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు : నేను బురదలో దిగాను కాబట్ట అధికారులు కూడా బురదలో దిగారన్నారు. జెసిబీలు ఎక్కాను, ట్రాక్టర్లు కూడా ఎక్కాను బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించామన్నారు. ప్రజలంతా శభాష్ అనేలాగా ప్రభుత్వ యంత్రాంగం కూడా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్ధసారధి, డా. నిమ్మల రామానాయుడు, ఏలూరు యంపి పుట్టా మహేష్ కుమార్, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళీరామకృష్ణ, రామరాజు సర్. సిఆర్ రెడ్డి కళాశాల సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి ప్రమాద ఘటనపై ఎంపీ పురందేశ్వరి దిగ్భ్రాంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : : దేవరపల్లి రోడ్డు ప్రమాదంపై రాజమండ్ర ఎంపీ , బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం చిలకావారి పాకలు సమీపంలో జీడిపిక్కల లోడ్‌తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి లారీ బోల్తా కొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఎంపీ పురందేశ్వరి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ ప్రమాదంలో నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన రోజువారి కూలీలు ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం తనను కలచివేసిందని ఆమె పేర్కొన్నారు. బాధిత కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి కుటుంబాలకు భగవంతుడిని మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్ధించారు. ఈ ఘటనపై తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న ఎంపీ పురందేశ్వరి క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేసారు. ఈ ఘటనని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా మంజూరయ్యేలా కృషిచేసారు.

## రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక 14,17,263 మెట్రిక్ టన్నులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా విన్నవించారు. పలు రీచ్ ల నుండి ఇసుక సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గి, రవాణా పరిస్థితులు మెరుగైన తురువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావిత ప్రాంతాల వల్ల ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. గురువారం ఉదయానికి రాష్ట్రంలోని 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,17,263 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని తెలిపారు. 9,610 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం 834 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 804 ధరఖాస్తుదారులకు 8,878 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా వివరించారు.

## స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు భేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకొస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత కొనియాడారు. బుధవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విజయవాడ రౌండ్ టేబుల్, అమరావతి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సేవా సంస్థలు వరద బాధితులకు అందజేసే బట్టల కిట్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వరద బాధితులను ఆదుకోవడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒకవైపు చంద్రబాబు ప్రభుత్వం సాయమందిస్తుంటే... మరో వైపు స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తమవంతు సాయమందిస్తూ వరద బాధితులకు అండగా ఉంటున్నాయన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయమందించే చేతులు మిన్న అనే నానుడిని స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు నిజం చేస్తున్నారని కొనియాడారు. వరద బాధితులకు సాయమందించడానికి మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం విజయవాడ రౌండ్ టేబుల్, అమరావతి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న బట్టల కిట్ ను మంత్రి ఆవిష్కరించారు. ఒక్కో కిట్ లో రూ.1500ల విలువ చేసే చీర, నైటీ, బెడ్ షీట్, లుంగీ, తువ్వాలు ఉన్నాయని ఆ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఇలా వెయ్యి మందికి రూ.15 లక్షల విలువ చేసే దుస్తులు పంపిణీ చేయనున్నట్లు మంత్రికి వెల్లడించారు.

## వరద బాధితులకు సినీ నటుల సాయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ వాంబే కాలనీలో వరద బాధితులను సినీ నటుడు సాయి దుర్గా తేజ్ పరామర్శించారు. వాంబే కాలనీలో అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వరద బాధిత వృద్ధుల సహాయార్థం రూ.2 లక్షల చెక్కును అందించారు.వరద బాధితులను పరామర్శించేందుకు విజయవాడకు వచ్చానని, వరద ముప్పు నుంచి అందరూ త్వరగా కోలుకోవాలని దుర్గమ్మను దర్శించుకుని ప్రార్ధించానని చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తత, బాధితులను రక్షించేందుకు చేపట్టిన చర్యలపై ప్రభుత్వ స్పందన బాగుందన్నారు. ప్రభుత్వం తగిన రీతిలో స్పందిస్తున్నందుకు హర్షం వ్యక్తంచేశారు.

# పరిహారం ప్రహసనం కాకుండా చర్యలు

**● రైతుకు తక్షణ సాయం అందించేందుకు డిజిటల్ అప్లికేషన్ ● దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో పెట్టుబడి రాయితీలో డిజిటల్ సేవలు ● రైతుకు న్యాయం చేసేందుకే తక్షణ సాయమన్న మంత్రి అచ్చెన్నాయుడు ● వ్యవసాయ, ఉద్యాన పంట నష్టం కింద 381.75 కోట్ల అంచనా ● వరి రైతుకు ముఖ్యమంత్రి రూ. 10 వేలు ప్రకటనతో అదనపు సాయం పంట దిగుబడి సమయంలో బీమా ద్వారా మరింత తోడ్పాటు ● వ్యవసాయ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపులు ప్రహసనంగా మారుతున్నాయని, రైతులకు పంట నష్టపరిహారం కింద పెట్టుబడి రాయితీ అందించే విధానంలో డిజిటల్ అప్లికేషన్ రూపొందించామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో దేశంలోనే తొలిసారి మరెక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం పారదర్శకంగా అందించేందుకు నూతన డిజిటల్ విధానంలో యాప్ అందుబాటులోకి తెచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు తెలియచేశారు. ఇటీవల సంభవించిన వరదలు, భారా వర్షాలు, గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, సంభవించిన పంట నష్టం, డిజిటల్ విధానంలో రూపొందించిన వెబ్ అప్లికేషన్ తదితర ప్రధాన అంశాలపై మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి బి. రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమీషనర్ డిల్లీరావు, ఉద్యాన శాఖ కమీషనర్ శ్రీనివాసులు వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. రైతులకు పంట దిగుబడి వచ్చే సమయంలో విపత్తుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి బీమా చెల్లిస్తామని, ప్రస్తుతం నష్టపోయిన రైతులకు అందించే ప్రభుత్వ సాయంతో పాటు దిగుబడి సమయంలో ఇచ్చే బీమా రైతులకు తోడ్పాటుగా నిలుస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీ రావు సంభవించిన పంట నష్టం వివరాల రియల్ టైమ్ నమోదు ప్రక్రియ, యాప్ సేవలను మంత్రి అచ్చెన్నాయుడుకి వివరించారు. ఇప్పుడు రూపొందించిన యాప్ ద్వారా పారదర్శకమైన డాటా నమోదు జరుగుతుందని, భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా పూర్తి స్థాయి సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటుందని కమీషనర్ ఢిల్లీ రావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ 2.06 లక్షల హెక్టార్లలో, ఉద్యాన శాఖ 19,735 హెక్టార్లలో పంట నష్టపోయినట్లు పారథమిక అంచనా సిద్ధం చేసినట్లు తెలిపారు. లక్షల మంది రైతులు వర్షాలు, వరదల కారణంగా నష్టపోయినట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వం రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.390.12 కోట్ల అంచనా సిద్ధం చేశామని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో యాప్ లో వివరాలు నమోదు చేయడం ద్వారా తక్షణ సాయం అందించడంతో పాటు రైతు లకు శాస్త్రవేత్తల సూచనలు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. రైతులకు విపత్తుల సమయంలో జరిగే నష్టం వెలకట్టలేనిదని, పెట్టుబడి రాయితీ కింద అందించే సాయం త్వరితగతిన ఇవ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో యాప్ రూపొందిందామని అన్నారు. క్షేత్ర స్థాయిలో రైతలకు వాటిల్లిన నష్టం అధికారులు యాప్ లో నమోదు చేయడం, అనంతరం ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించడం ద్వారా పారదర్శ కంగా నష్ట పరిహారం చెల్లింపులు జరుగుతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వరి సాగు చేస్తూ విపత్తుల కారణంగా నష్టపోయిన రైతులకు రూ.10 వేలు పరిహారం అందిస్తామన్న నిర్ణయంతో మరికొంత సాయం చేకూరుతుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. నష్టపో యిన రైతులందరికీ ప్రభుత్వ సాయం అందించాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు తరచూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

***బీమాతో అదనపు రక్షణ :*** రైతులకు ప్రకృతి విపత్తుల కారణంగా ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి రాయితీతో పాటు పంట దిగుబడి వచ్చే సమయంలో బీమా కంపెనీలు చెల్లించే బీమా సొమ్ము రైతులకు అదనపు రక్షణగా మారుతుందని, పంటల బీమా పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వరద ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

**● తొలిరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో భేటీ ● వివిధ శాఖల్లో జరిగిన నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన రాష్ట్ర అధికారులు ● ప్రాథమిక అంచనాగా రూ. 6,880 కోట్ల నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి వెల్లడించిన రాష్ట్ర ఉన్నతాధికారులు ● రాష్ట్ర అధికారుల నుండి సమగ్ర నివేదికను తీసుకున్న అనంతరం 2 బృందాలుగా విడిపోయి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సెంట్రల్ టీం ● గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ఒక టీం, కృష్ణా జిల్లాలో పర్యటించిన మరో టీం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టం అంచనా వేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా బుధవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల్లో జరిగిన నష్టంపై అన్ని శాఖల ఉన్నతాధికారులతో దాదాపు రెండున్నర గంటల పాటు కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ఆరుగురు సభ్యులతో కూడిన బృందం సమావేశమైంది. జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు కేంద్ర బృందానికి వరద పరిస్థితిని వివరించారు. అదే విధంగా రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వరద నష్టం తీవ్రతను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల వీడియోలను, ఫోటోలను కేంద్ర బృందానికి చూపిస్తూ రూ. 6,880 కోట్ల నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా వేసినట్లు ఉన్నతాధికారులు కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం ఏపీఎస్డిఎంఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను సెంట్రల్ టీం పరిశీలించింది. రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి సమగ్ర నివేదికను తీసుకున్న అనంతరం కేంద్ర బృందం రెండు టీమ్ లుగా విడిపోయి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. ఒక బృందం గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పర్యటిస్తే మరో బృందం కృష్ణా జిల్లాలో పర్యటించింది. కేంద్ర బృందం పర్యటన రాష్ట్రంలో రెండు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా సమావేశంలో వరద పరిస్థితి, నష్టం అంచనా, ప్రధానంగా వ్యవసాయం, హార్టికల్చర్, పశు సంవర్ధక, మత్స్య, పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, నీటి వనరులు, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల్లో సంభవించిన నష్టాలపై కేంద్ర బృందానికి రాష్ట్ర ఉన్నతాధికారులు సుదీర్ఘంగా వివరించారు. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏపీలో ఎన్నడూ రానంతగా కృష్ణా నదికి వరద వచ్చిందని తెలిపారు. వరదల వల్ల ఏపీకి అపార నష్టం సంభవించిందని వివరించారు.. వరదలు, భారీ వర్షాల ధాటికి 32 వార్డులు, 2 గ్రామాలు, 161 సచివాలయాల పరిధిలో దాదావు 10.63 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారని తెలిపారు.

రాష్ట్రంలో ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం (7) జిల్లాలు, 108 మండలాలు, 337 గ్రామాలు ప్రభావితం అయ్యాయని పేర్కొన్నారు. 246 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 45,855 మంది ప్రజలతో పాటు 522 మంది దివ్యాంగులు, గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. 28 అంబులెన్స్ లు, 199 మెడికల్ క్యాంపుల ఏర్పాటు ద్వారా 1,24,916 మంది ప్రజలకు అత్యవసర వైద్య సాయం అందించామని వివరించారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ లు వరద నీటితో నిండాయని సెంట్రల్ టీంకు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా డెల్టా మీదుగా కొల్లేరు సరస్సులో కలిసే బుడమేరు ఉప్పొంగిన కారణంగా ముంపుకు గురైన విజయవాడ నగరం పరిస్థితిని వివరించారు. బుడమేరుకు సామర్థ్యానికి మించి నీరు రావడం, గండ్లు పడటం, ప్రవాహానికి ఆటంకాలు కలగడం, విజయవాడ బ్యారేజ్ కు రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కులు వరద నీరు రావడం తదితర కారణాలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. పంటలు, రోడ్లు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతోందని కేంద్ర బృందానికి తెలిపారు.

గత 10 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక, పునరావాస చర్యలను తెలుపుతూ, ముఖ్యమంత్రి సహా మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసిన తీరును సెంట్రల్ టీం కు వివరించారు. 26గ్రా, 22గ్రా, 2 నేవీ బృందాలు, 6 హెలికాప్టర్లు, 212 బోట్లు, 488 గజ ఈతగాళ్ళు, 606 ట్రాక్టర్లు, 330 బస్సులు,92 ఆటో రిక్షాలు, 162 చిన్న, పెద్ద వాహనాలు, 32 జేసీబీలు, 188 టిప్పర్లు, ట్యాంకర్లు, 59 డ్రోన్ల సాయంతో సహాయక చర్యలు త్వరితగతిన చేపట్టామని కేంద్ర బృందానికి వివరించారు.

డ్రోన్లు, హెలికాప్టర్ లు, ఇతర వాహనాలు, సిబ్బంది ద్వారా బాధిత ప్రజలకు 3 పూటలా అల్పాహారం, మధ్యాహ్నా, రాత్ర భోజనం కోసం 1 కోటి 14 లక్షల 48 వేల 410 ఆహార ప్యాకెట్లు, 1 కోటి 12 లక్షల 91 వేల 296 త్రాగునీటి ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, 35,18,819 పాల ప్యాకెట్స్, 46,78,212 బిస్కెట్ ప్యాకెట్ లు, 4,23,800 కోడి గుడ్లు, 3,40,483 క్యాండిల్స్, 2,03,710 అగ్గిపెట్టెలు, దాదావు 3385 క్వింటాళ్ల కూరగాయలు, 2,06,770 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామన్నారు. పూర్తిగా నీటి కనెక్షన్లు పునరిద్ధరించామన్నారు. 7088 మంది పారిశుద్ధ్య సిబ్బందితో 8692 టన్నుల ఘన వ్యర్థాలను తరలించామన్నారు. సచివాలయాల్లో 100 శాతం శానిటేషన్ ప్రక్రియ దిగ్విజయంగా పూర్తిచేశామన్నారు.



## వరద సహాయం పెంచండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం బుధవారం పర్యటనకు వచ్చింది వరద ప్రభావిత ప్రాంతాల్లో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి వివరించారు. కల్లల్ కెపిసి నేతృత్వంలో ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రంగానే అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణానసం తగ్గించామని సిఎస్ తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి వర్ద వునరావాస చర్యలను పర్యవేక్షించడానికి సిఎస్ కేంద్ర బృందానికి వివరాలు తెలియజేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మంత్రుల హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలు వేగవంతం చేశారని ఆయా జిల్లాల్లో అధికార యంత్రంగానికి వరద సాయం వునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సీఎస్ కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సిఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎస్డిఆర్ ఎస్ఎఫ్ ప్రత్యేక బృా ఎందాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు కేంద్ర బృందానికి సిఎస్ వివరించారు. ఏటూరు నాగారం అటవీ ప్రాంతాల్లో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటన సైతం పర్యావరణ విపత్తు సమస్య కూడా సిఎస్ ప్రస్తావించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిలు కే రామకృష్ణారావు వికాస్ రాజ్ అడిషనల్ డీజీ మహేష్ భగవత్ డి జి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రాష్ట్ర సమర్థత శాఖ ముఖ్య కార్యదర్శి సభ్యసచి ఘోష్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్, రావు సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణకు పవన్ కోటి సాయం



### రేవంత్ రెడ్డికి కోటి చెక్కు అందించిన ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

- వరద బాధితుల సహాయార్థం విరాళం
- పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలంగాణ సీఎం
- సమస్యలు మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి
- ఇరు రాష్ట్రాల సమస్యలపై సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలంగాణ వరద బాధితులకు రూ.1 కోటి విరాళం అందించిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ తనను కలిశారని, వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్కు అందించారని తెలిపారు. జనసేనానికి నా తరవున, తెలంగాణ ప్రజల తరవున హృాదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల వరద బాధితుల కోసం పవన్ కల్యాణ్ రూ.6 కోట్ల విరాళం ఇచ్చారు. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు రూ.1 కోటి, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్కు రూ.1 కోటి ఇచ్చారు. అలాగే 400 గ్రామ పంచాయతీలకు... ఒక్కో పంచాయతీకి రూ.1 లక్ష చొప్పున ప్రకటించారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలను ఆయన వరద బాధితుల సహాయార్థం అందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృాద్ధి, జల వనరుల సంరక్షణపై ఆయనకు స్పష్టమైన ఆలోచనా విధానాలు ఉన్నాయంటూ రేవంత్ రెడ్డిని పవన్ కొనియాడారు. ఇటీవల ఏపీ, తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు పవన్ కల్యాణ్ రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున ప్రకటించారు. ఈ మేరకు ఇవాళ బుధవారం ఉదయం వరద బాధితుల సహాయార్థం రేవంత్ రెడ్డిని హైదరాబాద్లోని ఆయన నివాసంలో పవన్ కలిసి రూ.కోటి చెక్కును అందజేశారు. అనంతరం వారి భేటీపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. ప్రకృాతి విపత్తు వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అందజేసినట్లు చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి అప్యాయంగా స్వాగతించారని, ప్రజల కష్టాలు తీర్చేందుకు ఆయన చేస్తున్న కృాషి అభినందనీయమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ మేరకు వారు భేటీ అయిన ఫొటోలను ట్వీట్కు జత చేశారు.

### హెల్త్ ప్రొఫైల్ ఆఫ్ ఇండివిజ్వల్ ఇన్ ది ఫ్యామిలీ కార్యక్రమాన్ని

## ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హెల్త్ ప్రొఫైల్ ఆఫ్ ఇండివిజ్వల్ ఇన్ ది ఫ్యామిలీ అనే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం హైదరాబాద్ లోని డా. బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాఖ ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ,రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఆరోగ్య అవసరాలను దృాఎష్టిలో పెట్టుకొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 2011 జనాభా లెక్కల ప్రకారం 83.04 లక్షల కుటుంబాల లోని వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య వివరాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రతి గడపకు తిరిగి వారి హెల్త్ ప్రొఫైల్ ను డిజిటల్ రూపంలో యాప్ లో నమోదు చేయాలని మంత్రి అధికారాలను ఆదేశించారు. హెల్త్ ప్రొఫైల్ ఆఫ్ ఇండివిజువల్స్ ఇన్ ది ఫ్యామిలీ కార్యక్రమంలో భాగంగా పర్సనల్ డిటైల్స్, హెల్త్ హిస్టరీ రికార్డు లను ఈ యాప్ లో నమోదు చేయాలని అధికారులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆశ ఏఎన్ఎంలు ప్రతి గడపకు వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ఈ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధుల సూచనలను, సలహాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వారు ఇచ్చిన పలు సూచనలు ,సలహాలను నోట్ చేసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్.వి కర్ణన్, ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ విశాలాచ్చి, డిఎమ్ఈ డా. వాణి, టీవీవీపీ కమీషనర్ డా. అజయ్ కుమార్, రాష్ట్రం లోని ప్రవేట్ హాస్పటల్స్ ప్రతినిధుల పాల్గోన్నారు.

### మేం అధికారంలోకి వస్తే

# కేసీఆర్‌ను జైల్లో వేసేవాళ్ళం



- కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం రేవంత్‌కు సాధ్యం కావడం లేదు
- కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారు
- కేసీఆరే దశమ గ్రహం... నవగ్రహాలు చేయడం విడ్డూరం
- వరదలతో జనం అల్లాడుతుంటే కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు
- ప్రజలు కేసీఆర్‌కు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు... ఇగ రీ ఎంట్రీ కలే
- ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ బీజేపీదే
- శేరిలింగంపల్లి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. విదేశాల్లో పర్యటిస్తూ భారత్ ను కించపర్చడమే కాకుండా ఎన్నికల వ్యవస్థను విమర్శిస్తున్న రాహుల్ గాంధీకి ఈ దేశంలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు. మిస్టర్ రాహుల్ గాంధీ... క్విట్ ఇండియా అని నినదించారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి పోటీ చేయబోతున్నాయని చెప్పిన బండి సంజయ్... అందరూ కలిసి పోటీ చేసినా ఈసారి జీహెచ్ఎంసీపై కాషాయ జెండాను ఎగరేసి తీరుతామని, మేయర్ పదవిని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తడనుకున్న. కానీ రేవంత్ తో సాధ్యం కావడం లేదు. ఎందుకంటే కేసీఆర్ కు కాంగ్రెస్ లో ఎవరిని పట్టుకుంటే పనైతదో తెలుసు. అందుకే ఢిల్లీ పోయి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చిండు... అందుకే కేసీఆర్ కుటుంబం జోలికి రేవంత్ రెడ్డి వెళ్లడం లేదు. అదే బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ కుటుంబం అంతు చూసేటోళ్లం. అంకుశం సినిమాలో రాంరెడ్డిని ఎట్లా గుంజుకుపోయి జైల్లో వేశారో... అట్లనే కేసీఆర్ కుటుంబాన్ని గుంజుకుపోయి జైల్లో వేసేటోళ్లం. ఎందుకంటే కేసీఆర్ అన్ని అరాచకాలు చేసిండు.అని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి ఎస్సార్ కన్వెన్షన్ హాలులో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కూన రవి కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2028లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా. అంతకుముందు జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వందకు వంద శాతం మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. ఎంఐఎం గోడదూకే పార్టీ. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొంది. రాబోయే ఎన్నికల్లో ఆ మూడు పార్టీలు ఒక్కటై పోటీ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ ఎన్నికల్లో గెలువు మనదే. జీహెచ్ఎంసీని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కేసీఆర్, రేవంత్ రెడ్డి, ఒవైసీ ఒక్కటై పోటీ చేసినా బీజేపీ ఎదుర్కొవడంతోపాటు గెలిచి తీరుతాం. జీహెచ్ఎంసీ ఎవడి అయ్య జాగీరు కాదు. ఎంఐఎం పార్టీ ఆనవాళ్లు లేకుండా చేస్తాం. తెలంగాణలో ఎంఐఎం ఆనవాళ్లు లేకుండా చేస్తాం అన్నారు. బీజేపీ సభ్యత్వం ఎందుకు తీసుకోవాలంటే బీజేపీ సభ్యత్వమే ఎందుకు తీసుకోవాలి? ఇతర పార్టీలకు, బీజేపీకి ఉన్న తేడా ఏందో తెలుసా? కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా దేశంలోని పార్టీలన్నీ కుటుంబ, వారసత్వ పార్టీలు. అవినీతి పార్టీలు. రాష్ట్రానికి, ప్రాంతాలకే పరిమితమైన పార్టీలు. అవకాశవాద రాజకీయ పార్టీలు....కమ్యూనిస్టు పార్టీలకు క్యాడర్ పార్టీ.. కానీ ఓటర్లు లేని పార్టీ అని అన్నారు. బీజేపీ భిన్నమైన పార్టీ... దేశం కోసం పనిచేసే జాతీయవాద భావాలున్న పార్టీ. దేశం కోసం ప్రాణాలిచ్చే పార్టీ. కార్యకర్తల త్యాగాలు, వునాదులపై ఏర్పడ్డ పార్టీ. అట్టడుగునున్న పేదవాడికి సైతం ప్రభుత్వ ఫలాలు అందించాలని అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తున్న పార్టీ. సామాన్య కార్యకర్తను కూడా ప్రధానమంత్రిని, కేంద్ర, రాష్ట్ర మంత్రులను, రాష్ట్ర, జాతీయ అధ్యక్షులను చేసిన పార్టీ. 25 కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి కలిగించిన పార్టీ. దేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని దీన్ దయాళ్ ఆశిస్తే... అమలు చేసిన ప్రధాని వాజ్ పేయి. 370 ఆర్టికల్ రద్దు కోసం శ్యామాప్రసాద్ బలిదానం చేస్తే... ఆ స్ఫూర్తితో 370 ఆర్టికల్ ను రద్దు చేసిన మోదీ. మహిళలకు సమాన హక్కులు, వేతనాలివ్వాలని పార్లమెంట్ లో అంబేద్కర్ అడిగితే... అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ మహిళలకు చట్టసభల్లోనూ 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన పార్టీ బీజేపీ. దేశవిభజనవల్ల ఇతర దేశాల్లో నష్టపోయిన హిందువులందరికీ ఉమ్మడి పౌరసృ్మతి కల్పించాలనే ఆశయాన్ని నెరవేర్చిన పార్టీ. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి వేయాల్సిన ఓట్లు పొరపాటున కాంగ్రెస్ కు వేశారు. ఎందుకంటే పోరాటాలు చేసింది బీజేపీ... పొరపాటున చెయ్యి గుర్తుకు ఓట్లేస్తే అది నేడు భస్మాసుర హస్తమైందని బాధపడుతున్నరు. అదే వువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే... ఆ వువ్వు వికసించేదని అనుకుంటున్నరు. ఇగ కేసీఆర్ అరాచక పాలన సంగతి చెప్పనక్కర్లేదు. ప్రజల కోసం పోరాడుతున్న బీజేపీ కార్యకర్తలపై కేసులు పెట్టి, రౌడీషీట్లు పెట్టి వేధించిండు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తడనుకున్న. కానీ రేవంత్ తో సాధ్యం కావడం లేదు. ఎందుకంటే కేసీఆర్ కు కాంగ్రెస్ లో ఎవరిని పట్టుకుంటే పనైతదో. అందుకే ఢిల్లీ పోయి మాట్లాడుకుని వచ్చిండు... అందుకే కేసీఆర్ కుటుంబం జోలికి రేవంత్ రెడ్డి వెళ్లడం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ కుటుంబం అంతు చూసేటోళ్లం. అంకుశం సినిమా లో రాంరెడ్డిని ఎట్లా గుంజుకుపోయి జైల్లో వేశారో... అట్లనే కేసీఆర్ కుటుంబాన్ని గుంజుకుపోయి జైల్లో వేసేటోళ్లం. ఎందుకంటే కేసీఆర్ అన్ని అరాచకాలు చేసిండు. మా కార్యకర్తలపై కమ్యూనల్ షీట్లు, రౌడీ షీట్లు ఓపెన్ చేసి విపరీతంగా వేధించిండు. నాపై 109 కేసులు పెట్టిండు. ఇప్పటికీ ఆ కేసుల విషయంలో నిరంతరం కోర్టులు చుట్టూ తిరుగుతున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కాంప్రమేజ్ పొలిటిక్స్ చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతిపై విచారణ పేరుతో కాంగ్రెస్ సాగదీస్తూ ఆ కుటుంబాన్ని కాపాడుతుంటే అందుకు ప్రతిఫలంగా బీఆర్ఎస్ నేతలు 6 గ్యారంటీలపై నిలదీయకుండా విగ్రహాల లొల్లి, ఇతర అంశాలపై రాజకీయం చేస్తున్నారని తెలిపారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అంబేద్కర్ స్ఫూర్తితో బీజేపీ ముందుకుపోతూ ఈ దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తుంటే రాహుల్ గాంధీ మాత్రం విదేశాలకు పోయి భారత్ పరువు తీస్తున్నారని విమర్శించారు. హిందువుల పండగలపై నిబంధనలు పెడితే నోరు విప్పరు. గణేశ్ మండపాల పెడితే పర్మిషన్ అడుగతరు. కేసులు పెడతరు. ముస్లిం పండుగలకు మాత్రం పర్మిషన్ అవసరం లేదంటరు. ఇట్లా హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని పశ్నించని వాడు నా ద్రుష్టిలో హిందువే కాదు. అట్లాంటి వాడు నా ద్రుష్టిలో భారతీయుడే కాదు. దయచేసి ప్రతి ఒక్కరూ హిందువులపైన, పేదలపైన జరుగుతున్న అన్యాయాలపై నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్యదర్శి చెన్నమనేని స్రవంతి, శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ ఎం రవి కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, కో- కన్వీనర్ మణిభూషణ్ కార్పొరేటర్ గంగాధర్ బిజెపి నాయకులు మహిపాల్ రెడ్డి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరతతో పాటు సిబ్బంది సమస్యలు బాగా ఉన్నాయని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం నల్గొండ బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ మాట్లాడుతూ.. వరుస వర్షాలతో వైరల్ ఫీవర్స్ వ్యాపిస్తున్నాయని.. గ్రామాలకు వైరస్ పాకుతోందన్నారు. రోగులతో ప్రైవేట్ ఆసుపత్రులు కిటకిట లాడుతున్నాయన్నారు. నిరంతరాయంగా వైద్య సిబ్బంది పని చేస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం ఏర్పడుతుందని తెలిపారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో కిట్స్ కొరత ఉందన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృాఎష్టి సారించాలన్నారు. మెడికల్ కళాశాలల్లో టీచింగ్ స్టాఫ్ పూర్తిగా లేరన్నారు. మెడికల్ కాలేజ్ టీచింగ్ హాస్పిటల్స్లో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యంలో కట్టడాలు కూలగొట్టడానికి ఓ పద్ధతి ఉంటుందన్నారు. అన్ని రంగాల్లో ఇచ్చిన హామీలపై అతి తక్కువ కాలంలో విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. కేసీఆర్ అహంకారం గురించి తెలుసుకోవడానికి ఆరేళ్ళు పట్టిందన్నారు. కాంట్రాక్టర్లకు మూడేళ్లుగా బిల్లులు ఇవ్వడం లేదని పైరవీలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు.

## ఫుల్ పవర్‌తో దూసుకుపోతున్న హైడ్రా

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో హైడ్రా ఫుల్ పవర్స్ దూసుకుపోతోంది. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా నెక్ట్స టార్గెట్గా ఉంది. ఈ వారాంతంలో మూసి వైవుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి. ఇప్పటికే చాదర్ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది.

మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర రిపోర్ట్ అందజేసింది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు.

మరోవైవు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్-అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధించిన సర్వాధికారాలను హైడ్రాకు ఇచ్చేందుకు ఫైల్ కదిలింది. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని న్యాయ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ఫైల్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్దకు వెళ్లింది. ఒకటి, రెండు రోజుల్లో సీఎం రేవంతడ్డికి చేరనుంది.

ఆ వెంటనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దీంతో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, నీటి పారుదల, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు తదితర ముఖ్య శాఖల అధికారాలు హైడ్రాకు దక్కనున్నాయి.



# ఆక్రమణదారులు జైలుకే

- స్వచ్ఛందంగా వదలుకోకుంటే చర్యలు తప్పవు
- చెరువులను చెరపట్టిన వాళ్లను వదిలే ప్రసక్తి లేదు
- కచ్చితంగా అక్రమ కట్టడాలను నేలకూలుస్తాం
- పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై తెలంగాణ ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు.

**వరదలకు కారణం అదే**

హైదరాబాద్లో జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు.

**ఇదే హెచ్చరిక** : చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు రేవంత్. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమనదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు.

**మూసీ ప్రక్షాళన** : నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం వునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

**పోలీసులకు వరాలు** : ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించబోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్లో ఒకటి వరంగల్లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు రేవంత్ రెడ్డి. 50 ఎకరాల్లో వరంగల్లో మరో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్లో పోలీస్ స్కూల్ ప్రవేశాలు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసులు ఉద్యోమనేది బాధ్యతమాత్రమే కాదని... భావోద్వేగమని అన్నారు. తెలంగాణను వునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు రేవంత్. ఏ సమస్య వచ్చినా ముందుగా అందుబాటులో ఉండేది పోలీసులేనని అందుకే వారు ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. తెలంగాణను కాపాడుకునేందుకే ఖాకీ డ్రస్సులనే విశ్వాసం ప్రజలకు కల్పించాలని అన్నారు రేవంత్. అదే టైంలో తెలంగాణ యువతను వ్యసనాల బారిన పడేస్తున్న డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. అందరిని చూస్తోంటే తెలంగాణ డ్రగ్స్ రహితంగా మారుతుందన్న నమ్మకం కలుగుతోందన్నారు.

డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోవుతామని... డ్రగ్స్ పేరు వింటేనే వెన్నులో వణుకు వుట్టాలని అన్నారు.



**కాంక్రీట్ పోలీసింగ్ అవసరం**

కాస్మెటిక్ పోలీసింగ్ కాకుండా కాంక్రీట్ పోలీసింగ్ అవసరమన్నారు రేవంత్. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే నేరస్తులకు కాదన్నారు. తెలంగాణ అభివృాద్ధిలో పోలీసుల పాత్ర చాలా ముఖ్యమన్నారు రేవంత్ రెడ్డి. యువత ప్రాణత్యాగంతో సాదించుకున్న తెలంగాణ తొమ్మిదేళ్లుగా అనేక సమస్యలు ఎదుర్కొందన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని గుర్తు చేశారు. అన్నింటినీ చూసిన ప్రజలు కాంగ్రెస్కు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారి దయతో ప్రజాప్రభుత్వ ఏర్పడిందని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు పేర్కొన్నారు రేవంత్. ఒక్కో వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ వచ్చామని ఇప్పుడు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కూడా ప్రక్షాళించామన్నారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేసారు. తెలంగాణలో నిరుద్యోగ యువకులు ఉత్సాహంతో పరీక్షలకు సిద్ధం అవుతున్నారని ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడం, ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా రైతన్నలు, నేతన్నలు, గీతన్నలను ఆదుకుంటోందన్నారు రేవంత్. కేవలం 28రోజుల్లోనే 22 లక్షల 22 వేల 685 రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు వేసి రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.


AU SMALL FINANCE BANK

## బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన ADDRESS

కింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుందని AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్)** సాధారణ ప్రజలకు మరియు కస్టమర్‌లకు తెలియజేయడం. బ్రాంచ్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. లొకేషన్ యొక్క పాత మరియు కొత్త చిరునామా యొక్క వివరాలు అలాగే మార్పు యొక్క ప్రభావవంతమైన తేదీతో అనుబంధం-Aగా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్‌లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ని/కొత్త లొకేషన్‌ను సందర్శించాలని కోరడమైనది.
మరింత సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా క్రింది బ్రాంచ్ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి. ఈ నోటీసుతో అనుబంధించబడిన అనుబంధం-Aలో బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ అందించబడింది. AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఫిన్‌కేర్ యూనిట్)**.

"Annexure-A"

| బ్రాంచ్ కోడ్ | బ్రాంచ్ పేరు | రాష్ట్రం | చిరునామా మార్పు కొరకు అమలు తేదీ | పాత చిరునామా (ఫిన్‌కేర్ యూనిట్) | క్రొత్త బ్రాంచ్ కోడ్ | AU బ్రాంచ్ - లొకేషన్ | రాష్ట్రం | AU బ్రాంచ్ చిరునామా | AU బ్రాంచ్ మేనేజర్ సంప్రదించు నెంబర్ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 10499 | విశాఖపట్నం | AP | 14-Oct-2024 | డో.నం.47-1-99, గ్రౌండ్ ఫ్లోర్, 6వ లేన్, బివికె కాలేజ్ ప్రక్కన, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016 | 2621 | ద్వారకా నగర్ విశాఖపట్నం | ఆంధ్రప్రదేశ్ | ఈశ్వర్ పేరడైజ్, డోర్ నెం. 47-14-4&5, ద్వారకా నగర్ మెయిన్ రోడ్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. | 8003999585 |

సూర్య
విజయవాడ
గురువారం
12 సెప్టెంబర్ 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

తేదీ సెప్టెంబర్ 11, 2001 మంగళవారం. సమయం ఉదయం 8:46 గంటలు. స్థలం అమెరికాలోని న్యూయార్క్ మహానగరం. వేగవంతమైన అమెరికన్ జనజీవనం ప్రారంభమవుతున్న ఉషోదయ వేళలు. హఠాత్తుగా అమెరికన్ ఏయిర్లైన్స్ బోయింగ్ 767 విమానం 20,000 గ్యాలన్ల జెట్ ఇంధనంతో వరల్డ్ ట్రేడ్ సెంటర్, డబ్ల్యూటిఓ 110-అంతస్తుల నార్త్ టవర్లోని 80వ అంతస్తులోకి దూసుకెళ్లి విస్ఫోటన శబ్దాలను చేస్తూ జనాన్ని ఉవ్వెత్తున భయకంపితులను చేసింది. ఎవరూ ఊహించని ఈ దుర్ఘటనలో వేల మంది ప్రాణాలు కోల్పోగా, అనేకులు వివిధ అంతస్తుల్లో చిక్కుకుపోయారు. టవర్లో చిక్కుకున్న ప్రజల్ని కాపాడే ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే దాదాపు 9:03 నిమిషాల సమయంలో రెండవ బోయింగ్ - 767 యునైటెడ్ ఏయిర్లైన్స్ విమానం-175 డబ్ల్యూటిఓ సౌథ్ టవర్ 60వ అంతస్తులోకి దూసుకుపోయింది. ఈ పాశవిక దుర్ఘటనతో టవర్ నుంచి భయంకర మంటలు ఎగిసిపడ్డాయి. అమెరికాలోని ప్రఖ్యాత ప్రపంచ వాణిజ్య కేంద్రపు జంట ఆకాశహర్మ్యాలు చూస్తుండగానే జంట విమానాల

## ఇస్లామిక్ ఉగ్రవాదంతో మానవాళి మనుగడ ప్రశ్నార్థకం !

దాడిలో అగ్నికి ఆహుతి అవుతున్న వార్త దావానలంలా వ్యాపిస్తున్న వేళ, నగర వీధుల్లో హాహాకారాలు, భయంతో నగరవాసుల అగమ్యగోచర పరుగులు పెడుతున్న వేళలో ఉదయం 9:37 గంటలకు డౌన్టౌన్ వాషింగ్టన్ ప్రాంతంలోని యుయస్ మిలిటరీ కేంద్ర కార్యాలయం పెంటగన్ తూర్పు దిక్కున 3వ అమెరికన్ బోయింగ్ ఏయిర్లైన్స్ విమానం-77 దూసుకు పోవడం జరిగింది. ఈ దుర్ఘటనలో 125 మంది మిలిటరీ సిబ్బంది, పౌరులతో పాటు విమానంలోని 64 మంది ప్రయాణికులు సహితం ప్రాణాలు కోల్పోయారు. కాలిఫోర్నియాకు వెళ్లాల్సిన యునైటెడ్ ఫ్లైట్ - 93 విమానం హైజాక్ అయిన 40 నిమిషాలకు హైజాకర్లు కాక్పిట్కు నిప్పంటించడంతో పెన్సిల్వేనియా సమీప శాన్క్స్విల్లే క్షేత్రంలో 10:03 గంటలకు కుప్పకూలి పోయింది. ఈ దుర్ఘటనలో విమానంలోని 44 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. బోయింగ్ విమానం-767లోని జెట్ ఇంధన మంటలకు తట్టుకోలేక 10:30 గంటలకు నార్త్ టవర్ క్షణాల్లో కుప్పకూలి పోయింది. 09 సెప్టెంబర్ 2001న అలై?దా ఇస్లామిక్ తీవ్రవాద హైజాకర్లు నాలుగు జట్లుగా విడిపోయి సృష్టించిన నాలుగు విమానాల విధ్వంసం, జంట టవర్లు కూలిపోవడం, విమానయానం చేస్తున్న ప్రయాణికులతో కలిపి 78 దేశాలకు చెందిన 2,996 మంది పౌరులతో పాటు 19 మంది (3 జట్లలో ఐదుగురు సభ్యులు, ఒక జట్టులో నలుగురు సభ్యులు) సౌథీ అరేబియా, అరబ్ దేశాలకు చెందిన ఆత్మాహుతిదళ తీవ్రవాదులు మరణించగా, దాదాపు 25,000 మంది గాయాలతో బయట పడ్డారు. 1979లో అఫ్ఘానిస్థాన్ను రష్యా ఆక్రమించు కోవడంతో మ్మొదలైన తీవ్రవాద సెగలు నేటికీ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తూనే ఉన్నాయి. యుయస్ ప్రభుత్వం ఇజ్రాయిల్కు సహకారం, గల్ఫ్ యుద్ధం, సొమాలియా/లెబనన్/చెచన్యా/కాశ్మీర్లలో ముస్లిమ్లపై దాడులు, ఫిలిప్పీన్స్లో మోరో సంఘర్షనలు, ఇరాక్లో విధించిన ఆంక్షలు, మిడిల్ ఈస్ట్లో మిలిటరీ దళాలను మోహరిస్తున్న అమెరికాను శత్రు దేశంగా భావించిన అలై?దా తీవ్రవాద సంస్థ ఈ నాలుగు విమాన దుర్ఘటనలకు పకడ్బందీగా ప్రణాళికలు వేసి అమలు పరిచింది. డబ్ల్యూటిఓ ట్విన్ టవర్లు కూలిపోవడంతో 2,763 మంది ప్రాణాలు అర్పించారు. పెంటగన్ ప్రధాన కేంద్రంపై దాడి జరిగితే అమెరికా పూర్తిగా బలహీనపడేదని విశ్లేషించారు. ఈ నాలుగు హైజాక్ అయిన విమానాల ద్వారా అలై?దా ఆత్మాహుతిదళ తీవ్రవాదులు 'అమెరికాలోని భవనాలను సునాయాసంగా కూల్చవచ్చేమో కాని యుయస్ పునాదులను కదిలించలేరని' నాటి యుస్ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ అదే రోజు సాయంత్రం 7:00 గంటలకు తన టివి ప్రసంగంలో ప్రకటించారు. నాటి భయంకర మారణహోమానికి ప్రతీకార చర్యగా అఫ్ఘానిస్థాన్లోని తాలిబాన్ పాలనకు రెండు మాసాల్లోనే చరమగీతం పాడటం, అలై?దా అగ్రనాయకుడు ఒసామా బిన్ లాడెన్ను వెంటాడి 2011లో చంపడం చూశాం. ఈ 9/11 దుర్ఘటన నేపథ్యంలో యుయస్ నియమించిన '9/11 కమీషన్' తన నివేదికను 22 జూలై 2004న సమర్పించడం, ఈ దాడులకు ప్రధాన కారకుడు 'ఖలీద్ షేఖ్ మహమ్మద్' (ప్రస్తుతం అమెరికా కస్టడీలో ఉన్న) అని తేల్చింది. నాలుగు విమానాలను కూల్చివేయడంలో నలుగురు తీవ్రవాదులు ఫ్లైట్ శిక్షణ పొందడం, ఒకేసారి నాలుగు దుర్ఘటనలను జరపాలనే ప్రయత్నం చేయడంలో ఆత్మాహుతి దళాలు అధిక శాతం సఫలీకృతం అయ్యాయనే చెప్పాలి. 9/11 దుర్ఘటనతో 60 బిలియన్ డాలర్ల విలువైన డబ్ల్యూటిఓ టవర్లు నేలమట్టం కావడంతో పాటు అమెరికా ఆర్థిక వ్యవస్థ, స్టాక్ మార్కెట్ కుప్పకూలి పోయింది. ఒక్క న్యూయార్క్ నగరంలోనే 1,43,000 ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. కూలిన టవర్ల శిథిలాలను తొలగించడానికి 750 మిలియన్ డాలర్లు వెచ్చించాల్సి వచ్చింది. ఈ దుర్ఘటన ఫలితంగా వెలువడిన విష పొగలు, దుమ్ము ధూళి కణాల కారణంగా 10,000 మందికి కాన్సర్ సంబంధ వ్యాధులు వ్యాపించాయని 2018లో నిర్ధారించారు. అమెరికన్ ప్రభుత్వం 9/11 రోజున 'దేశభక్తుల దినం (పాట్రియాట్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. నాటి నుంచి నేటి వరకు అఫ్ఘానిస్థాన్లో తాలిబాన్లతో పోరాడుతూ, శత్రువులుగా భావించి, దూరంగా ఉంచుతూ, ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం యుయస్-నాటో దళాల సహకారంతో పని చేసింది. నేడు అనేక నెలలుగా కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయిల్-హమాస్ యుద్ధాలు ప్రపంచ మానవాళి శాంతి సౌభాగ్యాలకు విఘాతాలుగా మారుతూ మరో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తున్నట్లు తోస్తున్నది. యుయస్-నాటో దళాల ఉపసంహరణ నిర్ణయంతో తిరిగి తాలిబాన్లు అఫ్ఘానిస్థాన్ను చేజిక్కించుకోవడం, రక్తపాతం సృష్టించడం, షరియత్ చట్టాల నిర్భంధ అమలు, మహిళల్ని కట్టడి చేయడం, పౌరుల్ని భయభ్రాంతుల్ని చేయడం, తాలిబాన్లకు వ్యతిరేకంగా పని చేశారనే నెపంతో పౌరుల్ని వెతికి చంపడం లాంటి అమానవీయ దుశ్చర్యలకు తెర లేపినట్లు అయ్యింది. అగ్రరాజ్యం అమెరికా పలు సందర్భాలలో తీసుకున్న విదేశాంగ నిర్ణయాలు స్వల్పకాలం మేలు చేసినప్పటికీ, దీర్ఘకాలికంగా యుయస్కు నష్టాన్ని కలిగిస్తున్నాయని చరిత్ర చెబుతున్నది. పాముకు పాలు పోసి పెంచితే, ఏదో ఒకరోజు కాటు వేయక మానదు. ఎవరు తీసిన గోతిలో వారే పడతారనే నానుడిని అమెరికా మననం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఏది ఏమైనా 9/11 దుర్ఘటన అమెరికా చరిత్రలో అత్యంత చీకటి రోజుగా నిలుస్తున్నది. ప్రపంచ దేశాలు తీవ్రవాద ఊడల్ని నిర్ధాక్షిణ్యంగా పీకివేయడానికి సత్వర చర్యలు తీసుకోవలసిందే. ప్రపంతశాంతి కపోతాన్ని స్వేచ్ఛగా ఎగిరే వాతావరణాన్ని కల్పించాల్సిందే.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మానవ తప్పిదాలు, విపత్తులకు మూలాలు

● మానవ తప్పిదాలు అనేక విపత్తులకు కారణం ● మనిషి సరైన దిశా నిర్దేశం లేకుండా కొత్త పరిజ్ఞానాలు చేపడితే విపత్తులు సంభవించడం ఖాయం ● విపత్తులను అరికట్టడానికి మానవ తప్పిదాలను విశ్లేషించడం సరిదిద్దడం అత్యవసరం ●ప్రకృతితో అనుసంధానం లేకపోవడం ఇంకో కారణం ●సాంకేతికత అనేది ఎంత మంచిదైనా, దానిని వాడేటప్పుడు పూర్తి జాగ్రత్త అవసరం

డా: చిట్యాల రవీందర్
7798891795



ప్రపంచంలో సంభవించే అనేక విపత్తులకు ప్రధాన కారణం మానవ తప్పిదాలు. అభివృద్ధి పెరుగుతున్నకొద్దీ, మనిషి తన అవసరాల కోసం కొత్త కొత్త పరిజ్ఞానాలను, ప్రణాళికలను అమలు చేస్తుంటాడు. అయితే, వీటిని సరైన దిశా నిర్దేశం లేకుండా చేపడితే, ప్రమాదాలు, విపత్తులు సంభవించడం ఖాయం. మానవ తప్పిదాలు అనేవి వ్యక్తిగత పాఠశాల స్థాయి నుండి అంతర్జాతీయ సంస్థల వరకు అనేక రకాలుగా ఉంటాయి. అందువల్ల, విపత్తులను అరికట్టడానికి మానవ తప్పిదాలను విశ్లేషించడం సరిదిద్దడం అత్యవసరం. మానవ తప్పిదాలకు ముఖ్యమైన మూలం శ్రద్ధ లేకపోవడమే. ఏదైనా పని చేసేటప్పుడు పూర్తిగా దానిపై దృష్టి సారించకపోతే ప్రమాదాలు జరుగుతాయి. క్షణికమైన నిర్లక్ష్యం, చిన్న తప్పిదాలు కూడా పెద్ద విపత్తులకు దారి తీస్తాయి. ఉదాహరణకు, రోడ్డు ప్రమాదాలు చాలా వరకు డ్రైవింగ్ సమయంలో తగిన శ్రద్ధ లేకపోవడం వల్లనే సంభవిస్తుంటాయి. ఇలాంటి తప్పిదాలు వ్యక్తిగత స్థాయిలో మాత్రమే కాకుండా, పెద్ద సంస్థలు, ప్రభుత్వాలు కూడా తమ ప్రణాళికల్లో నిర్లక్ష్యం చేస్తే భారీ ముప్పులు వాటిల్లే అవకాశం ఉంది.ప్రకృతితో అనుసంధానం లేకపోవడం ఇంకో కారణం. మనిషి అభివృద్ధి కోసం ప్రకృతిని విస్తృతంగా వాడుకుంటున్నాడు. అయితే, ప్రకృతి వ్యతిరేకమైన చర్యలు తీసుకుంటే, పెద్ద విపత్తులు సంభవిస్తాయి. పర్యావరణం మీద తగిన శ్రద్ధ పెట్టకుండా, భూవనరులను ఎక్కువగా వినియోగించడమే అందుకు కారణం. అడవులను నాశనం చేయడం, నేల ఉత్పాదకతను తగ్గించే వ్యవసాయ పద్ధతులు, మరియు ప్రాజెక్టుల నిర్మాణం ప్రకృతి విపత్తులకు దారితీస్తాయి. విపరీత వర్షాలు, వరదలు, కరువు వంటి విపత్తులు మానవ చర్యలకు పరిణామాలు. నిర్వహణ లోపాలు మరో కారణం. సక్రమమైన నిర్వహణ లేకపోవడం అనేది మరొక ముఖ్యమైన మానవ తప్పిదం. పెద్ద ప్రాజెక్టులు, రిస్క్ ఉన్న కార్యకలాపాలను నిర్వహించేటప్పుడు సరైన పద్ధతులను, పరికరాలను ఉపయోగించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. ఉదాహరణకు, 1984లో జరిగిన భోపాల్ గ్యాస్ ప్రమాదం. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో సరైన భద్రతా పద్ధతులు పాటించకపోవడం వల్ల పెద్ద విపత్తు జరిగింది. ఈ సంఘటన లక్షలాది మందికి ప్రాణనష్టం కలిగించింది. ఈ ప్రమాదం మానవ తప్పిదాలకు ప్రాణాంతకమైన ఉదాహరణగా నిలిచింది. సాంకేతికత అనేది ఎంత మంచిదైనా, దానిని వాడేటప్పుడు పూర్తి జాగ్రత్త అవసరం. మనిషి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నప్పటికీ, వాటిని వాడే సమయంలో సరైన నిర్వహణ లేకపోతే విపత్తులు సంభవిస్తాయి. పెద్ద పరిశ్రమలు, నిర్మాణ రంగం, మరియు వాణిజ్య రంగాల్లో సాంకేతిక తప్పిదాలు ప్రమాదాలకు దారితీస్తాయి. సాంకేతిక పరిజ్ఞానంలో చిన్న లోపాలు కూడా పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి. ప్రకృతిని అధికంగా వినియోగించుకోవడం, అడవులను నాశనం చేయడం, మరియు వనరులను అదుపులో లేకుండా వినియోగించడం వల్ల ప్రకృతి విపత్తులు సంభవిస్తాయి. వరదలు, కరువు, భూకంపాలు, తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తులకు మానవ చర్యలే కారణమవుతుంటాయి. భూమిని అధికంగా వినియోగించడం వల్ల ప్రకృతి సమతుల్యం కుదరదు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దాని నిర్వహణలో తప్పిదాలు పెరుగుతున్నాయి. పెద్ద పరిశ్రమల్లో చిన్న లోపాలు కూడా పెద్ద విపత్తులకు దారితీస్తాయి. ఉదాహరణకు, న్యూక్లియర్ ప్లాంట్లు లేదా రసాయన పరిశ్రమలలో జరిగిన ప్రమాదాలు ఘోర పరిణామాలకు దారితీస్తాయి. అటువంటి సాంకేతిక లోపాలను పర్యవేక్షించకుండా వదిలేస్తే ప్రమాదాలు మరింత భయంకరంగా మారతాయి. సమాజంలో ఉన్న ఆర్థిక, సామాజిక అసమతుల్యం కూడా విపత్తులకు కారణం అవుతుంది. బహుళ ప్రజలు ఆకలి, పేదరికంతో పోరాడుతుంటే, మరోవైపు వనరులు అధికంగా ఉండేవారు వాటిని దుర్వినియోగం చేస్తున్నారు. ఈ అసమతుల్యం వల్ల సమాజంలో అసహనం, అశాంతి పెరుగుతుంది. ఫలితంగా ఆర్థిక సంక్షోభాలు, విధ్వంసక చర్యలు మొదలవుతాయి. ప్రకృతితో సరైన అనుసంధానం ఉండాలని ప్రతి ఒక్కరికీ తెలుసు. వనరులను సమతుల్యంగా వినియోగించాలి. అడవులను కాపాడాలి, నీటి వనరులను సంరక్షించాలి. పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలను తగ్గించి, ప్రకృతిని సంరక్షించడం ద్వారా పెద్ద విపత్తులను నివారించవచ్చు. అన్ని రంగాల్లోనూ నాణ్యత ప్రమాణాలను పాటించడం చాలా ముఖ్యమైన విషయం. సాంకేతికత, పరిశ్రమలలో నాణ్యతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు. ప్రతి పరిశ్రమలోనూ సర్వసాధారణం కాబోయే భద్రతా ప్రమాణాలు ఉండాలి.మానవ తప్పిదాలను తగ్గించేందుకు ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రతి కార్యక్రమం లేదా ప్రాజెక్టును సక్రమంగా పరిశీలించడం, భద్రతా ప్రమాణాలు పాటించడం, ప్రణాళికలను సమగ్రమైనవిగా రూపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందిందన్నా, దానిని అప్రమత్తంగా వినియోగించడం ముఖ్యం. ప్రతి సాంకేతిక పరికరాన్ని దాని పనితీరుపై పూర్తిగా అవగాహన ఉండేలా వినియోగించాలి. పరిశ్రమల్లో సాంకేతికతను పర్యవేక్షించే జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. మానవ తప్పిదాలు అనేవి ఆచరణలో సాధారణం అయినా, వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి చిన్న తప్పిదం పెద్ద విపత్తులకు దారితీస్తుంది. అందువల్ల, ప్రతి వ్యక్తి మరియు సంస్థలు తమ భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి. ప్రకృతితో అనుసంధానం, సాంకేతిక పరిజ్ఞానంలో జాగ్రత్తలు, మరియు భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా మనం విపత్తులను తగ్గించవచ్చు.

# రాజ్యాంగ ప్రజాస్వామిక స్ఫూర్తికే చేటు

● ఒకే ఘటన స్పీకర్లు,గవర్నర్లు,జడ్జీలు, మీడియా సంస్థలు ● ఏదైనా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ఆ బిల్లును చర్చించి అమలులోకి తీసుకురావాలి ● ఎన్నికైన శాసనసభ్యుడు కానీ, పార్లమెంటు సభ్యుడు కానీ తన పార్టీకీ, పదవికీ రాజీనామా చేయకుండానే మరొక పార్టీలోకి ● ప్రధాన ప్రింట్ ఎడియా,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలను స్వతంత్ర్యంగా, స్వేచ్ఛగా నడపడం ఈ రోజుల్లో కష్టమైన పనే.● వీటికి ప్రభుత్వాలను మార్చే శక్తి ఉన్నట్లు అనేక సార్లు రుజువయ్యాయి.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోం
9849328496



ప్రజాస్వామిక సౌధానికి శాసన నిర్మాణ శాఖ,కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ, పత్రికలు లేదా మీడియా నాలుగు స్తంభాలుగా ఉంటాయి.ఇవి భారత రాజ్యాంగం ప్రకారం మన ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెడుతూ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయి.అయితే మారుతున్న పరిస్థితుల్లో ఈ వ్యవస్థలు రాజకీయ కారణాలవల్ల వాటి విధి నిర్వహణను సక్రమంగా నిర్వహించటం లేదు.

**1.బాధ్యతలకు దూరంగా స్పీకర్లు:** శాసనసభలో అధికార పార్టీ ఏదైనా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు ఆ బిల్లును చర్చించి అమలులోకి తీసుకురావాలి. కానీ, చాలా సందర్భాల్లో అధికార పార్టీకి పూర్తి మెజారిటీ ఉండటం వల్ల చాలా ముఖ్యమైన బిల్లులు కూడా చర్చకు రాకుండానే సభ ఆమోదం పొందుతున్నాయి.కొన్ని సార్లు చర్చకు స్పీకర్ అనుమతించటం లేదు.ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడే సమయం ఇవ్వటం లేదు.మైకు కట్ చేయటం,లేదా ఏదో మిషతో విపక్షాలను సభ బయటకు పంపి బిల్లును ఏకంగా ఓటింగ్ కు పెట్టి, ఏకపక్షంగా బిల్లు పాస్ చేయటం చూస్తున్నాము.ఇది పూర్తిగా అప్రజాస్వామికం అని అందరికీ తెలుసు.కానీ ఆచరణలో ఆ విలువలను కాపాడగలిగేది స్పీకర్ మాత్రమే. శాసన నిర్మాణ సభకు అతని నిర్ణయమే కీలకం. స్పీకర్ అధికార పక్షానికి చెందినవాడైనప్పటికీ స్పీకర్ పదవి చేపట్టిన తరువాత ఆ పార్టీకి రాజీనామాచేసి 'ఏ పార్టీకి చెందని వ్యక్తి'గా ("నాన్ పార్టీజాన్ " )గా ఉండాలి.కానీ అలా నిష్పాక్షికంగా వ్యవహరించటం లేదు. తాను కూడా అధికార పక్ష సభ్యుడిగానే ప్రవర్తించటం గమనార్హం.

**పరోక్షంగా ఫిరాయిపులకు ప్రోత్సహం:** అలాగే, ఒక పార్టీ టికెట్ పై ప్రజాప్రతినిధిగా ఎన్నికైన శాసనసభ్యుడు కానీ, పార్లమెంటు సభ్యుడు కానీ తన పార్టీకీ, పదవికీ రాజీనామా చేయకుండానే మరొక పార్టీలోకి ఫిరాయిస్తున్నాడు.ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిది.ఎందుకంటే ప్రజలు ఒక పార్టీని నమ్ముతారు. ఆ పార్టీ ప్రణాళికను అమలు చేస్తారు అనే నమ్మకంపై ఆ పార్టీ టికెట్ లభించిన అభ్యర్థికి ఓట్లు వేస్తారు.ఇలా అకస్మాత్తుగా పార్టీని ఫిరాయించి మరో పార్టీలోకి ఫిరాయించటం తనను గెలిపించిన ఓటర్ల నమ్మకాలను అవమానపర్చినట్లే. అయితే, ఏదైనా విషయంలో పార్టీ నిర్ణయాలకు భిన్నంగా ఆలోచన వచ్చినప్పుడు ఆ ఆలోచనలను ఆ పార్టీని గౌరవించనప్పుడు, విభేదాలు తలెత్తి ఆ పార్టీకి దూరంగా ఉండదలిస్తే, ఆ పార్టీకి,పార్టీ ద్వారా వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దం పడుతుంది. అంతేకానీ, పార్టీ పదవిని వదులుకోకుండా మరొక పార్టీలోకి ఫిరాయించటం ముమ్మాటికి అప్రజాస్వామికమే. అలాటి వారిపై స్పీకర్ పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం వెంటనే నిర్ణయం తీసుకొని అనర్హత వేటు వేయాలి.కానీ,అధికార పార్టీ సూచన మేరకు స్పీకర్ అనర్హత వేటు వేయకుండా సుదీర్ఘంగా కాలయాపన చేయటం, పరోక్షంగా అధికార పక్షానికి సహకరించి ఫిరాయింపులను ప్రోత్సహించటమే అవుతుంది. హైకోర్టు ఇదే విషయాన్ని నేడు తప్పుపట్టింది.స్పీకర్ నిర్ణయం తీసుకోవటానికి సహేతుక గడువు పెట్టుకోవటం అవసరం. స్పీకర్ తన విధి నిర్వాహణలో ఫేయిల్ కావటం వల్లనే విపక్షాలు హైకోర్ట్,సుప్రీం కోర్టులను న్యాయం కోసం ఆశ్రయించాల్సి వస్తుంది.ఇది అనవసరంగా కోర్టుల విలువైన సమయాన్ని వృధా చేయటం కాదా? కోర్టులు స్పీకర్ల బాధ్యతలను గుర్తుచేయాల్సి రావటం విచారకరం.వారి బాధ్యతను,అధికారాన్ని కోర్టు తీసుకోవాలా?

**గవర్నర్లు:** వీరు కూడా క్యాబినేట్ ఆమోదించి,శాసన సభలు మెజార్టీతో ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదించాలి. లేదా మరోసారి పరిశీలించమని తిరిగి శాసనసభకు పంపాలి. లేదా రాష్ట్రపతి ఆమోదానికి పంపాలి.ఈ రాజ్యాంగ నిబంధనలు పాటించకుండా గవర్నర్లు సుదీర్ఘ కాలం తమ దెగ్గరే బిల్లులు పెడింగులో ఉంచుకోవటం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమే.ఈ సందర్భంలో కూడా అనేక సార్లు సుప్రీం కోర్టు గవర్నర్ అధికారాలు,బాధ్యతలు గురించి తీర్పులు చెప్పాయి. గవర్నర్లు తమకు రాజ్యాంగం ఇవ్వని అధికారాలకోసం పాకులాడటం విచిత్రం.గవర్నర్ ఆమోదం పొందటంలో సుదీర్ఘ కాలయాపన వల్ల ఎన్నికైన ముఖ్యమంత్రి, మంత్రి వర్గం సకాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించ లేక పోతున్నారు.గవర్నర్లు రాజ్యాంగ ప్రతినిధులుగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధులుగా సమాఖ్య వ్యవస్థ పరిష్టితకు పనిచేయకుండా కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విపక్షల విమర్శలు ఎదుర్కోవటం విచారకరం. కేరళ,కర్నాటక,తమిళనాడు,వెస్ట్ బెంగాల్,న్యూ డిల్లీ,తెలంగాణ మొదలైన రాష్ట్రాల గవర్నర్లు పెట్టే ఇబ్బందులపై కోర్టు తలుపులుతట్టిన వారే.

**న్యాయమూర్తులు:** హైకోర్ట్,సుప్రీం కోర్టు న్యాయమూర్తులు సంకుచిత రాజకీయ పార్టీలకు అతీతంగా నిష్పాక్షికంగా తమ తీర్పులు చట్టబద్ధంగా ఉండాలి.రాజ్యాంగబద్ధమై ఉండాలి.తాము న్యాయం చేయటమే కాదు. తాము నిష్పాక్షికంగా న్యాయం చేస్తున్నట్లు ప్రజలకు అనిపించాలి, కనిపించాలి కూడా. కానీ ఇటీవల కాలంలో హైకోర్ట్,సుప్రీంకోర్ట్ న్యాయమూర్తుల తీర్పులు కొన్ని అధికార పార్టీకి అనుకూలంగా పాక్షిక దృష్టితో ఇచ్చినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి.ఈ విమర్శలకు అవకాశం ఇచ్చేలా తమ పదవీ విరమణ పొందిన ఒకరిద్దరు న్యాయమూర్తులు గవర్నర్ గా,రాజ్యసభ చైర్మెన్ గా పదవులు పొందటం కారణం కావొచ్చు. పదవులకు అతీతంగా ఏ వ్యక్తి అయినా ఏదోక పార్టీని అభిమానించటం, ఆపార్టీ విధానాలు నచ్చటం సహజం.అంత మాత్రం చేత వారు దోషులు కారు. పైగా పౌరులుగా స్వతంత్ర అభిప్రాయం కలిగి ఉండటం వారి హక్కు కూడా. అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే... వారి సొంత రాజకీయ భావాలు వారు ఇచ్చే తీర్పులపై పడరాదనే అభిప్రాయం కీలకం. ఏది ఏమైనా ఈ ఆధునిక సంక్లిష్ట పరిస్థితుల్లో నిష్పాక్షికంగా,రాజకీయ పార్టీల ప్రభావాలకు అతీతంగా నిబద్ధతతో,రాజ్యాంగ,మరియు నైతిక విలువలు కాపాడుకుంటూ విధి నిర్వాహణ చేయవలసి రావటం 'కత్తి మీద సామే'.

**మీడియా:** ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియా ప్రధానంగా మీడియా పరిధిలోకి వస్తాయి. ప్రధాన ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలను స్వతంత్ర్యంగా, స్వేచ్ఛగా నడపడం ఈ రోజుల్లో కష్టమైన పనే. వీటి స్థాపనకు వందల కోట్ల పెట్టుబడి అవసరం. ఇవి పెద్ద పరిశ్రమలుగా స్థిరపడ్డాయి. నిర్వాహణ భారంగా ఉంది.ఆదాయం కోసం విధిగా ప్రభుత్వాల కార్పోరేట్ రంగాల వ్యాపార ప్రకటనలపై ఆధారపడాల్సి ఉంటుంది.ఇవి ఇప్పుడు ప్రజా సేవా రంగం నుండి తప్పుకొని ఒక వ్యాపార సంస్థలుగా,కార్పోరేట్ సెక్టార్ గా ఎదిగిపోయాయి.ప్రభుత్వ సహకారం లేకుండా బడా మీడియా సంస్థలు బ్రతకలేవు. అలాగే మీడియా సహకారం లేకుండా ప్రభుత్వాలు కూడా దీర్ఘకాలం నిలదొక్కుకోలేవు. ఇవి రెండూ పరస్పర ఆధారితాలు.వీటికి ప్రభుత్వాలను మార్చే శక్తి ఉన్నట్లు అనేక సార్లు రుజువయ్యాయి. అందుకే ఈ బడా మీడియా సంస్థలు ప్రభుత్వాల నుంచి ప్రత్యక్ష పరోక్ష ఆర్థిక లాభాలను,రక్షణలను కోరుకుంటాయి. లేదా ఆ ప్రభుత్వాలను రోజూ విమర్శిస్తూ ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తూ ఎన్నికల్లో బలమైన ప్రభుత్వాలను కూడా పడగొడతాయి. కనుక ప్రభుత్వం- మీడియా పరస్పర సహకారం తో హిపోక్రసీతో ఒకరితో ఒకరు 'మిలాకత్' "క్విడ్ ప్రోకో " అవుతూ నడుస్తాయి.ఇవి రెండూ ప్రజాస్వామ్యం నిలబెట్టే పాత్రను పోషిస్తున్నట్లు పోజు పెడతాయి.

**ప్రభుత్వాలకు/పార్టీలకు స్వంత మీడియా దన్ను:** ఈ రోజుల్లో ప్రభుత్వాలు, లేదా పార్టీలు ఇతర మీడియాను తమ రాజకీయ పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటూనే.. అధనంగా తమ పార్టీ లక్ష్యాలను ప్రజలపై బలంగా రుద్దటానికి ఒక పెద్ద పేపర్ ను, టీవీ ఛానళ్ళను కలిగి ఉన్నాయి. వీటికి తోడు ఇండిపిండెంట్ సోషల్ మీడియా సంస్థలను పోషిస్తున్నాయి. వీటి పని విపక్షాలపై లేనిపోని ఆరోపణలు, దూషణలతో దుమ్మెత్తి పోయటం.స్వపక్షం గొప్పతనం చాటే కంటెంట్ తయారు చేసి ప్రజలపై ప్రయోగించటం.వీటిలో 90శాతం అర్ధ సత్యాలు,అభూత కల్పనలే ఉంటాయి.నిజాలు చాలా అరుదుగా ఉంటాయి.

**చిన్నపత్రికలు,స్వతంత్ర జర్నలిస్టుల యూట్యూబ్ ఛానళ్ళు:** అసలు మీడియా కర్తవ్యం లేదా బాధ్యత ప్రభుత్వ పథకాలను,నిర్ణయాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు అందించటం. విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయటం.అలాగే ప్రజల కోర్కెలు, అవసరాలు,కష్టాలు,ప్రజాభిప్రాయం ప్రభుత్వానికి సమాచారం అందించటం. ఈ రోజుల్లో చదువుకున్న నిరుద్యోగులు,అంకిత భావం కల కొద్దిమంది జర్నలిస్టులు స్వంతంత్ర్యంగా చిన్న పత్రికలు నడుపుకుంటున్నారు. కొందరు యూట్యూబ్ ఛానళ్ళను నడుపుకుంటూ కొద్దిపాటి ఆదాయంతో బ్రతుకుతున్నారు.వారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారు.ఈ మధ్య కాలంలో ఇవి అసంఖ్యాకంగా పెరిగిపోయాయి. సెల్ ఫోన్ విప్లవం ద్వారా జాతీయ అంతర్జాతీయ సమాచారం క్షణాల్లో టెక్స్ట్,ఆడియో,వీడియో,డిజిటల్ రూపంలో ప్రజలకు అందుతున్నాయి. పసి పిల్లలు మొదలుకొని వయో వృద్ధుల వరకు సుమారు 15-18 గంటలు వీటిని హత్తుకొని ఉంటున్నారు.వీటి ప్రభావం చెప్పలేనంతగా ప్రజలపై ఉంది.ఛాట్- జీపీటీ మొదలైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విప్లవంతో సమాచారం, విజ్ఞానం,వినోదం,మోసాలు, మంచీ,చెడూ రెండూ ఉన్నాయి. మేయిన్ మీడియా ప్రభావం తగ్గింది. సెల్ ఫోన్ లో సమస్త విశ్వం కనిపిస్తుంది. అందుకే వీటి కంటెంట్ పై ఆంక్షలు పెట్టాలని ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి.ప్రభుత్వాలు వీటి ధాటికి వణికి పోతున్నాయి. ప్రజా విమర్శలు వైరల్ కావటంతో ప్రభుత్వ పథకాల లోపాలు ప్రజలకు అందిస్తున్నందున వీటిని అరికట్టాలని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. సెల్ ఫోన్ చేతిలో ఉంటే,విశ్లేషణా శక్తి ఉంటే, ఈ రోజున ప్రతి వ్యక్తీ ఓ స్వతంత్ర జర్నలిస్టే.

# భూమితోనే సామాజిక న్యాయం



ఈ అనంత విశ్వంలో ఏ జీవి ఐన బతకాలంటే పంచభూతాలు అనేవి అత్యవసరం, పంచభూతాలు అనగా భూమి ఆకాశం గాలి నీరు నిప్పు అని మన అందరికీ తెలిసిన విషయమే అందులో నేటి ఆధునిక సమాజంలో భూమికి ఉన్న విలువ ఏంటో జగమెరిగిన సత్యం.కొన్ని సందర్భాల్లో భూమికి వెలకట్టలేము కూడా ఎందుకంటే అత్యంత విలువైనవిగా చెప్పుకునే బంగారం, డైమండ్స్ మొదలగు ముఖ్యమైన మూలకాలు కూడా భూమితో ముడిపడి లభించేవి కాబట్టి, అంతటి విలువైన భూమి ప్రతి మనిషికి ఉంటే ఈ విశ్వంలో ఎక్కడ ఉన్న ఒకరిపై ఆధారపడకుండా స్వశక్తిగా ఎలాంటి తారతమ్యాలకు లోను కాకుండా గొప్పగా బతకగలడు.కానీ నేడు ఆ భూమి ప్రపంచ వ్యాప్తంగా పక్కన పెడితే మన దేశ పరిస్థితులకు అనుకూలంగా మలుచుకొని ప్రతి కుటుంబానికి ప్రభుత్వాలు భూ పంపిణీ చేయాల్సిన అవసరత ఎంత ఉన్నదో ఒక రచయితగా సామాజిక స్పృహ ఉండి మానవత్వ,హేతువాద భావాలు గల వ్యక్తిగా భూమి యొక్క గొప్పతనాన్ని మరియు ప్రభుత్వాలు భూ పంపిణీ చేయాల్సిన అవసరత ఎంత ఉన్నదో ఈ యొక్క వ్యాసంలో వివరించదలుచుకున్న. ఇక అసలు విషయానికి వస్తే మన తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో భూమి ఎవరి చేతుల్లో అత్యధికంగా ఉన్నదని ఆరా తీస్తే స్వాతంత్ర్యనంతరం భారతదేశాన్ని మరియు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న 10% ఉన్న పెట్టుబడిదారులు భూస్వాములైన అగ్రకుల పాలకవర్గాల చేతుల్లోనే ఉన్నదని అనేక సంస్థల సర్వేల ద్వారా ఆధారలతో సహా నిరూపణ కాపాడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో మరియు దేశంలో ఎక్కువ స్థాయిలో వ్యవసాయ భూమి ఉన్న ఉన్నత కులాలు మాత్రమే అభివృద్ధిలో ముందు ఉంటున్నాయి వ్యవసాయ భూమి లేని కులాలు నేటి ఆధునిక సమాజంలో వెనుకబాటుకి గురవుతున్నాయని స్పష్టంగా నిరూపణ కాపాడుతున్నది. అందుకే భూమికున్న ప్రాముఖ్యతను గుర్తించే దేశంలో సామాజిక అసమానతలు పోయి సమసమాజం ఏర్పాటు కావాలంటే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిని మొత్తం కూడా జాతీయం చేసి ప్రతి కుటుంబానికి భూమి సమ పంపిణీ చేయాలని ఆనాడు చెప్పాడు కానీ బ్రిటిష్ వారిని తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చుకొని పాలన వ్యవస్థ మొత్తం జనాభా ధమాషా ప్రకారం అన్ని కులాల వారికి పంపిణీ చేయకుండా తరతరాలుగా సమాజాన్ని ప్రభావితం చేస్తున్న అగ్రకులాలు మాత్రమే నాటి నుండి నేటి వరకు పాలకులవుతున్నారనేది జగమెరిగిన సత్యం.అంబేద్కర్ చెప్పిన ప్రకారం స్వాతంత్రానంతరం ఏర్పడిన ప్రభుత్వాలు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో భూమిని మొత్తం కూడా పాలకవర్గాలైన ఆధిపత్య కులాల చేతిలో ఉండకుండా సమసమాజ స్థాపన కోసం నిరుపేదలైన 90% బీసీ ఎస్సీ ఎస్టీలకు భూ పంపిణీ చేసినట్లయితే ప్రపంచంలోనే భారతదేశంలో అభివృద్ధి చెందిన దేశంగా అగ్ర స్థానంలో ఉండును. కానీ కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల పెత్తనం వల్ల నిరుపేదలైన 90% బీసీ ఎస్సీ ఎస్టీ లను తమ గుప్పిట్లోనే పెట్టుకోవాలనే స్వార్థపూరిత ఉద్దేశంతో అభివృద్ధి నిరోధకులుగా ఉండి ఆనాటి నుండి నేటి వరకు అటు దేశాన్ని ఇటు రాష్ట్రాన్ని పాలిస్తున్న అగ్రకుల పాలకవర్గాలు సామాజిక న్యాయం చేయకుండా అసమర్థ పాలకులుగా దోపిడీ పాలకులుగా అయ్యారని నిరూపణ కాపాడుతున్నది. మనం బాగా గమనిస్తే 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలని పరిపాలించిన కులాలు సామాజిక వర్గంగా అతి తక్కువ శాతం ఉన్న రెడ్డి వెలమ కమ్మ కాపు బ్రాహ్మణ వైశ్య అని చరిత్ర చెప్తున్న సత్యం. దీని ఆధారంగా చేసుకొని అయా కులాల సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధిని పరిశీలిస్తే, తరతరాలుగా పాలన వ్యవస్థలో భాగస్వాములైన అగ్రకుల కుటుంబలు కనుక ప్రతి గ్రామంలో కూడా తక్కువల తక్కువ ఐదు నుండి పది ఎకరాల వరకు ఈ పాలక కులాల వారికి వ్యవసాయ భూమి ఉండడం గమనర్హం. భూమికి రాజ్యాధికారానికి ఎంతటి సంబంధం ఉన్నదో తెలపడానికి చిన్న ఉదాహరణ చెప్పదలుచుకున్న,ఒక నెల క్రితం హైదరాబాదులో జరిగిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సమ్మిట్ లో ఆ కార్యక్రమ ఏర్పాటుకు బీజం వేసిన జట్టి కుసుమ కుమార్ ఏమని చెప్పారంటే, కమ్మ కులస్తులందరూ కూడా భూమిని అమ్ముకోవద్దు ఉన్నత ఉద్యోగాలు చేయడం కోసం విశ్వంలో ఎక్కడికి వెళ్లిన కానీ గ్రామాల్లో మనకి ఉన్న భూమిని కౌలుకి ఐన ఇచ్చుకోవాలి కానీ అమ్ముకోకూడదు, భూమి మన చేతిలో లేకుంటే ఎలాంటి వ్యవసాయ ఉత్పత్తులు చేయలేము,ఎలాంటి పరిశ్రమలు పెట్టలేము తద్వారా మనకు సంపద రాదు తద్వారా రాజకీయ వ్యవస్థలో మనం ఎలాంటి ప్రభావితం చూపలేము కాబట్టి ప్రత్యక్షంగా పరోక్షంగా రాజ్యాధికారంలో కమ్మ కులస్తుల ప్రభావం యెల్లకాలం ఉండాలంటే కమ్మ కులస్తుల చేతిలో భూమి ఉండడం చాలా ముఖ్యమని ఆయన చెప్పారు. ఇక్కడ మనం గమనించవలసిన విషయం ఏంటంటే గత 70 ఏళ్లుగా వ్యవసాయ భూమి ఎక్కువ శాతం అత్యధికంగా ఉన్న అగ్రకులాలు మాత్రమే పాలకులయ్యారు. భూమిలేని 90% బీసీ ఎస్సీ ఎస్టీలు అత్యధిక భూమి ఉన్న భూస్వాములైన అగ్రకుల పాలక వర్గాలు చేత పాలించబడుతున్నరని నిరూపణ కాపాడుతున్నది.70 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో అగ్రకులాలు మాత్రమే పాలకులుగా ఉండటం మూలంగా నేడు మనకు క్షుణ్ణంగా గమనిస్తే గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు తక్కువలో తక్కువ ఐదు నుండి పది ఎకరాల వరకు భూమి ఉన్న రెడ్డి రావు కమ్మ కాపు బ్రాహ్మణ వైశ్య వ్యక్తులే ఎక్కువగా ఉన్నతంగా చదువుకొని ఎక్కువ మోతదులో ఆదాయాన్ని సంపాదించడం కోసం విదేశాల్లోకెళ్ళి అక్కడ స్థిరపడిపోయిన వారు నేడు వేల, లక్షల వ్యక్తులు ఉండటం గమనర్హం.ఇక్కడ మనం గమనించదగిన విషయం ఏంటంటే ఒక కుటుంబానికి ఒక ఐదు నుండి పది ఎకరాల భూమి ఉంటే అయా కుటుంబాలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎంతో బలపడతాయని గత చరిత్రను గమనిస్తే నిరూపణ కబడుతున్నది. ఈ భూమికి రాజ్యాధికారానికి ఉన్న సంబంధాన్ని పసిగట్టిన,బాబా సాహెబ్ అంబేద్కర్ కి అసలైన వారసుడైన ఈ దేశంలో ప్రజాస్వామ్యం వల్ల జరిగే అద్భుతన్ని చూయించాడు కాన్షీరాం. అంబేద్కర్ కలలు కన్న అశోక గణ రాజ్యన్ని ఏర్పాటు చేయడమే తన జీవిత లక్ష్యంగా పెట్టుకొని ఈ దేశంలో మెజారిటీ వర్గాలైన బీసీ ఎస్సి ఎస్టీ ప్రజలందరిని ఉద్దేశించి బహుజన సమాజం కోసం పార్టీని స్థాపించి, పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాన్షీరాం దాదాపు 12 లక్షల 50 వేల ఎకరాల వ్యవసాయ భూమిని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ కుటుంబాలకి 2 నుండి 3 ఎకరాల ఉచిత భూ పంపిణీ చేశాడు.దేశంలోనే అలాంటి సాహసం ఇంతవరకు ఏ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూడా చేయలేదు. మళ్ళీ అదే పూలే,అంబేద్కర్,కాన్షీరాం ల ఆలోచన ధోరణి లో తెలంగాణ కేంద్రంగా అనుసరిస్తున్న ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజ్, భూమికి బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారానికి మరియు సమసమాజ స్థాపనకి ముడిపడి ఉన్న అంశాలను పసిగట్టి మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అసలు భూమిలేని నిరుపేద కుటుంబాలకి కుల మతాలకు అతీతంగా నీటి సౌకర్యంతో కూడిన ఒక ఎకరా భూ పంపిణీ చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది.ఎందుకంటే అసలు భూమిలేని పీడిత కులాలకు కనీసం ఒక ఎకరా భూమి ఇచ్చిన అయా కుటుంబాలకు ముందుగా ఆత్మగౌరవం వస్తది,పరాయి వ్యక్తులపై, ప్రభుత్వాలపై ఎక్కువగా ఆధారపడకుండా తమకున్న ఎకర భూమినైన సేద్యం చేసుకోని తమ పిల్లల్ని చదివిస్తూ ఉన్నతులు గా తీర్చిదిద్దుకోగలుగుతారు.ఇది విశారదన్ మహారాజ్ కి పీడిత కులాల పట్ల సమసమాజ స్థాపన పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా గమనించాలి. తాజా తెలంగాణ రాజకీయలని పరిశీలిస్తే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నక కూడా రాష్ట్రాన్ని పాలిస్తున్న అగ్రకుల ప్రభుత్వాలకి అణగారిన వర్గాలకు ఉచిత భూ పంపిణీ పట్ల ఎలాంటి నిబద్ధత, ప్రణాళికలు లేవని గత పది యేండ్లు పాలించిన బిఆర్ఎస్ పార్టీకి నేడు తెలంగాణని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న విధి విధానాలని చూస్తే ఉచిత భూ పంపిణీ చేయాలనే ఉద్దేశం లేనట్లుగా కనబడుతున్నది.ఏది ఏమైనప్పటికీ ప్రపంచ దేశాల్లో భారతదేశం అత్యున్నత స్థానంలో ఉండాలనిన మరియు భవిష్యత్ తరాల అభివృద్ధి దృష్ట్యా సామాజిక అసమానతలు లేకుండా ఉండాలంటే భారత రాజ్యాంగం చెప్పున్న విధంగా అయా రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని భూమిని జాతీయం చేసి చట్టసభల్లో చట్టం చేసుకోని కుల, మతాలకి అతీతంగా ప్రతి కుటుంబానికి భూమి సమ పంపిణీ చేసినట్లయితే భారతదేశం అత్యున్నత స్థానంలో ఉంటాదనే విషయాన్ని నేటి పాలకులు గ్రహించాల్సిన సత్యం.అప్పుడు మాత్రమే అటు రాష్ట్రాలు మరియు దేశం వృద్ధిని సాధిస్తాయి లేకుంటే ఎన్ని తరాలు మారిన సామాజిక రుగ్మతలు సామాజిక అసమానతలు ఉంటాయని గ్రహించాలి.మనిషి ఆశ జీవినే కానీ కొందరి స్వార్ధ పాలకుల మూలంగా అవసరానికి మించి ప్రకృతిని బలి తీసుకుంటే అదే ప్రకృతి మానవ సమాజానికె మనుగడ లేకుండా చేస్తుందనే సత్యాన్ని గత చరిత్ర నుండి నేటి ఆధునిక సమాజంలోని అగ్రకుల పాలకులు గుణపాఠం నేర్చుకోని ప్రకృతిలో ఉన్న సహజ సంపద ఎవరి సొంతం కాదని గుర్తుయేరగి, మరి ముఖ్యంగా మానవ మనుగడికి అవసరమైన భూమిని ఎవరు కని పెంచి పోషించలేదు కాబట్టి ఎంతటి వారికైనా భూమిపై సర్వహక్కులు ఉండవు. కాబట్టి ప్రకృతి సంపదలో ప్రతి తలకి సమాన వాటా ఉండాల్సిందే అప్పుడు మాత్రమే భారతీయ సమాజం ఎలాంటి సామాజిక రుగ్మతలు లేకుండా సామాజిక న్యాయంతో విరజిల్లుతుంది.

బి పుల్లెంల గణేష్
9553041549

# ఆసియా-పసిఫిక్ చైర్మన్‌గా రామ్మోహన్ నాయుడు


● ఏకగ్రీవంగా ఎన్నుకున్న 40 సభ్య దేశాల ప్రతినిధులు ● సింగపూర్ ప్రతిపాదనకు మద్దతు ప్రకటించిన భూటాన్ ● దేశం తరపున దక్కిన గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తా ● విమానయానాన్ని మరింతగా అందుబాటులోకి తీసుకువస్తా: రామ్మోహన్ నాయుడు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ సభ్య దేశాల ఛైర్మన్ ఎన్నిక బుధవారం నిర్వహించారు. ఇందులో ఏపీఎంసీ ఛైర్మన్గా కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును సింగపూర్ దేశం ప్రతిపాదించగా భూటాన్ దేశం మద్దతుతో ఆయా దేశాల ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంటే 40 సభ్య దేశాల ప్రతినిధులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ దేశం తరపున దక్కిన గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. విమానయాన రంగాన్ని ప్రజలకు మరింతగా అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు సభ్య దేశాల మధ్య రవాణాను సులభతరం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఆకాశ మార్గాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సభ్య దేశాలన్నీ ఉమ్మడిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.



# ఎలక్ట్రానిక్స్ రంగంలో 60 లక్షల ఉద్యోగాలు

● దేశీయంగా చిప్స్ తయారీ పై భారత్ ఫోకస్ ● సెమీ కండక్టర్ మ్యాన్యు ఫ్యాక్చరింగ్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు ● భారత్ విధానాల వల్ల లక్షన్నర కోట్ల పెట్టుబడులు వచ్చాయి ● సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ



ఢిల్లీ: ప్రపంచంలోని ప్రతి ఎలక్ట్రానిక్ డివైస్ లో భారత్లో తయారు చేసిన చిప్ ఉండాలనేది తమ ఆకాంక్ష అని, దేశంలోనే 100 శాతం ఎలక్ట్రానిక్ తయారీ జరగాలన్నదే తమ కల అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్పో మార్ట్లో 'సెమికాన్ ఇండియా 2024'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెమీకండక్టర్ల రంగానికి చెందిన ప్రతినిధులు, నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ... భారత్లో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరారు. భారత్ను సెమీ కండక్టర్ హౌస్గా మార్చేందుకు చేయాల్సిందంతా చేస్తామన్నారు.

దేశంలో ప్రస్తుతం త్రీ డైమెన్షనల్ పవర్ ఉందన్నారు. అనుకూలమైన ప్రభుత్వం, తయారీ రంగానికి అనుకూలమైన వాతావరణం, ఆశావహ మార్కెట్... ఈ మూడు భారత్లో ఉన్నాయన్నారు. టెక్నాలజీ రుచి ఏమిటో తెలిసిన ఇలాంటి మార్కెట్ మరోచోట దొరకదన్నారు. భారత్లో మార్కెట్ అనుకూల వాతావరణం ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైనా తట్టుకొని నిలబడగలిగే సరఫరా గొలుసు అన్నింటికీ ముఖ్యమన్నారు. అలాంటి సరఫరా గొలుసును సృష్టించేందుకు భారత్ కృషి చేస్తోందన్నారు. కరోనా సమయంలో ఈ విషయంలో భారత్కు ఎదురు దెబ్బలు తగిలాయని గుర్తు చేసారు. ఇప్పుడు భారత్లో కనుక పెట్టుబడులు పెడితే 21వ శతాబ్దంలో చిప్స్ కొరత రానే రాదన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి... విలువను సృష్టించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం ఉంటుందన్నారు. చిప్ అంటే కేవలం సాంకేతికకు మాత్రమే పరిమితం కాదని, కోట్లాదిమంది పౌరుల ఆకాంక్షలను నెరవేర్చే మాధ్యమం అన్నారు.

**డిజిటల్ యుగానికి సెమీకండక్టర్ ఆధారం:** డిజిటల్ యుగానికి సెమీకండక్టర్ ఆధారమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తన నివాసం 7 లోక్ మార్గ్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఈ రంగంలోని అనుభవజ్ఞులతో మోడీ సమావేశమయ్యారు. ప్రజాస్వామ్యం, సాంకేతికత మానవాళి ప్రయోజనం కోసం కలిసి పనిచేయాలని సూచించారు. సెమీకండక్టర్ రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదగడానికి భారత్కు అన్ని సామర్థ్యాలు ఉన్నాయని, భారతదేశంలో గరిష్ట సంఖ్యలో సెమీకండక్టర్లను తయారు చేయడం ద్వారా తాము మా అవసరాలను తీర్చడమే కాకుండా ప్రపంచానికి సరఫరా చేస్తామని వెల్లడించారు. విధానాలను మెరుగుపరచడం ద్వారా తమ సహకారం ఉంటుందని మోడీ హామీ ఇచ్చారు.

**ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం:** సెమీకండక్టర్ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తి సహకారాలు ఉంటాయని ప్రధాని మోడీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ రంగాన్ని ఎంత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్తోందో ఈ సమావేశంలో అర్థమవుతోందన్నారు. ప్రపంచం మొత్తం సెమీకండక్టర్ పరిశ్రమ దృష్టి ఇప్పుడు భారత్పైనే ఉందన్నారు. భారతదేశంలోని సెమీకండక్టర్ పరిశ్రమ కూడా ప్రభుత్వంపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉందని, ఇప్పుడు చాలా గ్లోబల్ కంపెనీలు కూడా ఇన్వెస్ట్మెంట్ చేసేందుకు ముందుకొస్తున్నాయని గుర్తు చేశారు. ఇంతకు ముందు భారతదేశంలో ఇలాంటి అవకాశాలు ఎప్పుడూ లేవని, ఇప్పుడు గ్లోబల్ కంపెనీలు అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాయన్నారు.

**కొత్త ఆలోచనలు:** మీ ఆలోచనలు వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా భారతదేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని ప్రధాని మోదీ అన్నారు. సెమీకండక్టర్లు ప్రతి అవసరానికి ఆధారం అవుతాయని, భారతదేశం ఇప్పుడు అటువంటి దిశలో పయనిస్తోందన్నారు. సామాజిక, డిజిటల్, మౌలిక సదుపాయాలు వంటి ప్రతి రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. తాము కొత్త ఆలోచనలపై పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది. భారతదేశంలో ప్రతిభకు కొదవలేదు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారిని పరిశ్రమలను సమర్థంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్తో పాటు పలు సెమీకండక్టర్ కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సెమికాన్ ఇండియా 2024:** సెప్టెంబర్ 11న సెమీకండక్టర్ పరిశ్రమపై దృష్టి సారించిన గ్లోబల్ ఈవెంట్.. సెమికాన్ ఇండియా 2024ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మూడు రోజుల సదస్సు, "షేపింగ్ ది సెమీకండక్టర్ ఫ్యూచర్" అనే థీమ్తో 250 మందికి పైగా ఎగ్జిబిటర్లు, 150 మంది స్పీకర్లతో సహా పరిశ్రమ నుండి కీలకమైన వ్యక్తులను ఒకచోట చేర్చుతుంది. గ్లోబల్ సెమీకండక్టర్ హబ్గా మారడానికి భారతదేశం నిబద్ధతను ఈ ఈవెంట్ హైలైట్ చేస్తుంది. సెమీకండక్టర్ల తయారీలో స్వయం ప్రతిపత్తి కోసం భారతదేశం కృషి చేస్తోంది. 2021లో ప్రారంభించిన ఇండియన్ సెమీకండక్టర్ మిషన్, ఈ ప్రయత్నంలో కీలక భాగం. భారతదేశంలో చిప్ల తయారీ ప్లాంట్లను స్థాపించడానికి కంపెనీలను ఆకర్షించడానికి ఆర్థిక ప్రోత్సాహకాలు, రాయితీలను అందించడం దీని లక్ష్యం.

# పాకిస్తాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం

● వణికిన ఉత్తర భారత్



కరాచీ: దాయాది దేశం పాకిస్తాన్లో భూకంపం సంభవించింది. బుధవారం మధ్యాహ్నం 12:58 గంటలకు రిక్టర్ స్కేల్పై 5.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. పంజాబ్ ప్రావిన్స్లోని నైరుతి భాగంలో డేరా ఘాజీ ఖాన్ ప్రాంతానికి సమీపంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని వాతావరణ శాఖను ఉటంకిస్తూ స్థానిక మీడియా నివేదించింది. పాకిస్థాన్లోని పెషావర్, ఇస్లామాబాద్, లాహోర్ భూకంప ప్రభావానికి లోనయ్యాయి. మరోవైపు ఉత్తర భారత రాష్ట్రాల్లో కూడా తేలికపాటి ప్రకంపనలు సంభవించాయి. న్యూఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, జమ్మూకశ్మీర్తో పాటు ఆఫ్ఘనిస్తాన్ అంతటా భూకంపం సంభవించినట్లు తెలుస్తోంది. ఒక యూజర్ సోషల్ మీడియాలో ఢిల్లీలో స్వల్పంగా ప్రకంపనలు వచ్చినట్లు తెలిపాడు. సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు, ఇతర వస్తువులు కొద్దిసేపు వణుకుతున్నటు సోషల్ మీడియాలో వీడియోలు కూడా విడుదలయ్యాయి. జూన్ నెలలో ఢిల్లీలో భూకంపం రాగా నెలల వ్యవధిలోనే రెండోసారి ప్రకంపనలు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు మరింత డేటాపై అన్వేషణ చేస్తున్నారు.

# ఇరాక్ పర్యటనలో ఇరాన్ కొత్త అధ్యక్షుడు



బాగ్దాద్: మిడిల్ఈస్ట్లో తీవ్ర ఉద్రిక్తతలు జరుగుతున్న తరుణంలో ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ బుధవారం ఇరాక్లో పర్యటిస్తున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన అక్కడికి చేరుకున్నారు. పొరుగు దేశాలతో సన్నిహిత సంబంధాలు మరింత పెంచుకోవాలనే లక్ష్యంతో అధికారం చేపట్టిన తర్వాత తన మొదటి విదేశీ పర్యటనను ఇరాక్లో చేపట్టారు. ఇరాక్ ప్రధాని మహమ్మద్ షియా అల్-సుదానీ బాగ్దాద్ విమానాశ్రయం వద్ద అధ్యక్షుడు మసౌద్కు స్వాగతం పలికారు. అక్కడే కాసేపు ఇద్దరు మాట్లాడుకున్నారని అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో ఇరాన్పై అమెరికా ఆంక్షలను విధించడంతో అంతర్జాతీయంగా మద్దతును కూడగట్టడానికి అలాగే, ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై అమెరికా నేతృత్వంలోని ఆంక్షల ప్రభావాన్ని తగ్గించడానికి పొరుగు దేశాలతో సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధ్యక్షుడు నిర్ణయించుకున్నాడు. ఉక్రెయిన్కు వ్యతిరేకంగా రష్యాకు స్వల్ప-శ్రేణి క్షిపణులను సరఫరా చేసినందుకు పాశ్చాత్య దేశాలు ఇరాన్పై ఆంక్షలను మంగళవారం ప్రకటించిన తర్వాత ఆయన పర్యటన జరిగింది. హెలికాప్టర్ ప్రమాదంలో ఇబ్రహీం రైసీ మరణించిన తరువాత జులైలో ఇరాన్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పెజెష్కియన్, తన పొరుగు దేశాలతో వాణిజ్యం, ఇతర సంబందాలను పెంచుకోవాలని చూస్తున్నాడు. తాజా పర్యటనలో పెజెష్కియాన్ ఇరాక్లోని షియా పవిత్ర నగరాలైన నజాఫ్, కర్బలా పుణ్యక్షేత్రాలను కూడా సందర్శిస్తారు.

# 70ఏళ్లు పైబడిన వారికీ ఆయుష్మాన్ భారత్

● కేంద్ర కేబినెట్ నిర్ణయం ● తాజా నిర్ణయంతో 6కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది ● సామాజిక, ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రూ.5లక్షల వరకు ఉచిత చికిత్స ● ఇప్పటికే లబ్ది పొందుతున్న వారికి అదనంగా మరో రూ.5లక్షలు బీమా




ఢిల్లీ: కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలో 70ఏళ్లు,ఆ పైబడిన వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. 70 ఏళ్లు, ఆపై వయస్సు కలిగిన వారికి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం గొప్ప మానవతా దృక్పథంతో కూడుకున్నదన్నారు. తాజా నిర్ణయంతో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది కలుగుతుందని.. వారి సామాజిక, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందే అవకాశం దక్కుతుందని తెలిపారు. ఇప్పటికే ఈ పథకం కింద లబ్దిదారులుగా ఉన్న కుటుంబాల్లో ఉన్న సీనియర్ సిటిజన్లకు అదనంగా మరో రూ.5లక్షలు బీమా వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఇతర బీమా పథకాల్లో చేరి ఉన్నవారు ఏదైనా (కొనసాగిస్తున్న బీమా లేదా పీఎంజేఏవై) ఎంచుకొనేందుకు వెసులుబాటు కల్పించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని 2018 సెప్టెంబర్లో కేంద్రం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి సభ్యునికి ఆయుష్మాన్ కార్డు అందిస్తారు. ఈ కార్డుతో ఆసుపత్రిలో చేరినప్పుడు రూ. 5లక్షల వరకు వైద్యసేవలు ఉచితం.

**'పీఎం ఈ-డ్రైవ్'కు ఆమోదం:** ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రూ.10,900 కోట్లతో 'పీఎం ఈ-డ్రైవ్' పథకానికి కేంద్రం ఆమోద ముద్ర వేసింది. దీనిద్వారా దేశవ్యాప్తంగా 88,500 ఛార్జింగ్ స్టేషన్లకు కేంద్రం తోడ్పాటు అందించనుంది. అలాగే, 31,350 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుల కోసం రూ.12,461 కోట్ల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇది దేశంలోని 4.5 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తుంది.. ఇందులో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉంటారు" అని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈఎస్ఐసీ, ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కింద కవర్ చేయబడిన వ్యక్తులను కూడా ఇందులో అర్హులుగా పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లు పథకం కింద చేరడం కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నందున.. ఈ కవరేజ్ త్వరలో అందుబాటులోకి రానుంది. లక్షలాది మంది వృద్ధులకు సమగ్ర ఆరోగ్య కవరేజీని అందించడం.. వృద్ధాప్య సభ్యులతో ఉన్న కుటుంబాలకు మరింత ఆర్థిక రక్షణ కల్పించడం ఈ నిర్ణయం వెనక ఉన్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తుంది. ఇక, 70 ఏళ్లు పైబడిన పౌరులందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద ఉచిత చికిత్స అందుతుందని ఈ ఏడాది ప్రారంభంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రకటించారు. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం 55 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆరోగ్య సేవలను అందిస్తున్న ఆయుష్మాన్ భారత్-ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పురోగతిని కూడా రాష్ట్రపతి ముర్ము ప్రస్తావించారు.

# దేశ వ్యతిరేక శక్తులకు అండగా నిలుస్తున్నారు

● రాహుల్‌కు అదో అలవాటుగా మారింది ● ప్రాంతీయవాదం, మతం, భాష పరంగా చీలికలకు ఆజ్యం పోస్తున్నారు ● దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు ● బీజేపీ ఉన్నంత కాలం రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు: అమిత్ షా



ఢిల్లీ: అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై మండిపడ్డారు. దేశాన్ని విభజించేందుకు కుట్ర పన్నుతోన్న శక్తులకు అండగా నిలబడటం రాహుల్కు, కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. "దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్కు అలవాటుగా మారింది. జమ్మూకశ్మీర్లో నేషనల్ కాన్ఫరెన్స్కు చెందిన దేశవ్యతిరేక, రిజర్వేషన్ల వ్యతిరేక అజెండాకు మద్దతు ఇవ్వడమైనా సరే, విదేశీ గడ్డపై భారత్ వ్యతిరేక ప్రకటనలైనా సరే.. ఆయన ప్రతిసారీ దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ప్రాంతీయవాదం, మతం, భాష పరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టింది. రిజర్వేషన్ల రద్దు గురించి మాట్లాడి.. వాటిపై కాంగ్రెస్ వ్యతిరేకతను మరోసారి మనముందుంచారు. ఆయన మనసులో మెదిలే ఆలోచనలే చివరకు మాటల రూపంలో బయటపడ్డాయి. ఇక్కడ నేను రాహుల్కు ఒక విషయం స్పష్టంచేయాలని అనుకుంటున్నాను. బీజేపీ ఉన్నంతకాలం రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అలాగే దేశభద్రతతో ఆటలాడలేరు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్య పర్యటనలో భాగంగా రాహుల్ గాంధీ పలు ప్రసంగాలు చేశారు. ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ.. "ప్రస్తుతం భారత్లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదు. అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంది. భారత్లో ఇప్పటికీ నిష్పక్షపాత పరిస్థితులు లేవు. ఆ రోజులు వచ్చిన తర్వాత రిజర్వేషన్ల రద్దు గురించి మేం ఆలోచిస్తాం" అని రాహుల్ వ్యాఖ్యానించారు. "మీడియా, దర్యాప్తు ఏజెన్సీలతో ప్రజలను ఒత్తిడికి గురిచేసి.. భాజపా, ప్రధాని మోడీ భయాన్ని వ్యాప్తి చేశారు. కానీ, ఎన్నికల తర్వాత అదంతా తారుమారైంది. ఇప్పుడు భాజపాను చూసి ఎవరూ భయపడట్లేదు. ఇప్పుడు పార్లమెంట్లో నేను ప్రధాని ముందుకెళ్లి.. '56 అంగుళాల ఛాతీ ఇక చరిత్రే' అని చెప్పగలను" అని రాహుల్ ఎద్దేవా చేశారు. భారత్లో అన్ని రాష్ట్రాలు సమానమేనన్న ఆలోచనను ఆర్ఎస్ఎస్ అర్థం చేసుకోలేక పోతోందన్నారు. విదేశీ గడ్డపై రాహుల్ దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేయడంతో బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు.

# డ్రైవర్ లేకుండానే బుల్లెట్ ట్రైన్

● జపాన్‌లో 2030నాటికి డ్రైవర్ లెస్ బుల్లెట్ ట్రైన్లు



టోక్యో: జపాన్ అనగానే మనకు గుర్తొచ్చేది బుల్లెట్ రైలు. సురక్షిత ప్రయాణం, సమయపాలనకు అవి పెట్టింది పేరు. శరవేగంగా దూసుకుపోతున్నప్పటికీ వాటిలో ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. 2030 నాటికి అక్కడ డ్రైవర్లు లేకుండా బుల్లెట్ ట్రైన్లు నడిపేందుకు చర్యలు చేపడుతున్నారు. తూర్పు జపాన్ రైల్వేలో తొలిసారిగా ఇలాంటి ట్రైన్లను ప్రవేశపెట్టనున్నారు. 2028 నాటికి అక్కడ ఒక మార్గంలో నడిచే రైళ్లలో డ్రైవర్ సేవలు పూర్తిగా ఆటోమేటెడ్ కానున్నాయని.. అయినప్పటికీ డ్రైవర్లు క్యాబిన్లోనే అందుబాటులో ఉంటారని ఆ సంస్థ పేర్కొంది. ఆ తర్వాత ఏడాది నుంచి డ్రైవర్ లెస్ రైళ్లను ట్రయల్ రన్ ద్వారా చేపట్టాలని కంపెనీ భావిస్తోంది. 2030 మధ్య నాటికి టోక్యో-నిగాటా మధ్య జోట్సు మార్గంలో పూర్తిస్థాయి డ్రైవర్ లెస్ ట్రైన్లను ప్రవేశపెట్టనున్నట్లు కంపెనీ తెలిపింది.

'దేశంలో జనాభా తగ్గుతున్న నేపథ్యంలో డ్రైవర్ లెస్ ట్రైన్లను తీసుకురావడం, రైల్వే నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం ఎంతో ముఖ్యం. రైల్వేలో కొత్త సాంకేతికతను నిరంతరం అందిపుచ్చుకుంటూ ఉండాలి. డ్రైవర్ లెస్ సేవలు కార్మికుల కొరత, ఇతర సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి" అని రైల్వే ప్రతినిధి తెలిపారు. జపాన్లో జనాభా క్షీణిస్తుండటంతో ఇప్పటికే అక్కడి ఆర్థిక వ్యవస్థలోని అనేక రంగాలు కార్మికుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇక జపాన్లో బుల్లెట్ రైలును షింకాన్సెన్ అని పిలుస్తారు. షింకాన్సెన్ అంటే జపనీస్ భాషలో 'కొత్త ట్రంక్లైన్' అని అర్థం.

# అమెరికాను కనిపెట్టింది మనవాళ్లే


● మధ్యప్రదేశ్ విద్యాశాఖ మంత్రి సంచలన వ్యాఖ్యలు ● విద్యార్థులకు తప్పుడు చరిత్ర బోధించారు ● స్థానిక గిరిజనులను కొలంబస్ ఎలా నాశనం చేశాడో నేర్పాలి ● బర్కతుల్లా విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో ఇందర్ సింగ్ పర్మార్





భోపాల్: అమెరికాను ఇటలీ నావికుడైన క్రిస్టఫర్ కొలంబర్ 1492లో కనుగొన్నట్లు ఇన్నాళ్లు మనం చదువుతున్నాం. అయితే ఇదంతా తప్పు అని మధ్యప్రదేశ్ విద్యాశాఖ మంత్రి ఇందర్ సింగ్ పర్మార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాను డిస్కవరీ చేసింది కొలంబస్ కాదని మన దేశ పూర్వీకులేనని సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. అలాగే పోర్చుగీస్ అన్వేషకుడు వాస్కోడిగామ భారదేశాన్ని కనుగొన్నట్లు మన విద్యార్థులకు తప్పుడు చరిత్ర బోధిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఆయన భోపాల్ లోని బర్కతుల్లా విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ కోలంబస్ అమెరికాను కనుగొన్నాడనే విషయంలో భారతీయ విద్యార్థులకు సంబంధం లేదు. వారికి నేర్పించవలిసింది అక్కడి స్థానిక గిరిజన ప్రజలను కోలంబస్ ఎలా హింసించాడు ఎలా నాశనం చేశాడో నేర్పించాలన్నాడు. వారు ఎలా చంపబడ్డారు, ఎలా కన్వర్ట్ చేయబడ్డారో బోధించాలన్నారు. ఆఫ్రికాలోని జాంజిబార్ ఓడరేవులో గుజరాతీ వ్యాపారి చందన్ తో తాను భారత్ ను చూడాలనే కోరికను వస్కోడిగామా వ్యక్తం చేయడంతో చందన్ తన ఓడను అనుసరించాలని వాస్కోడిగామాకు చెప్పాడని అంతే తప్ప ఆయన ఇండియాను కనుగొనలేదన్నారు. భారతీయ వ్యాపారి చందన్ ఓడ తన కంటే చాలా పెద్దదని వాస్కోడగామా స్వయంగా రాశాడని, అయితే పోర్చుగీస్ అన్వేషకుడు భారతదేశాన్ని కనుగొన్నాడని విద్యార్థులకు తప్పుడు చరిత్ర బోధించారని పర్మార్ చెప్పారు. పర్మార్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# గాజా యుద్ధంతో 80వేల ఇళ్లు ధ్వంసం



గాజా: గతేడాది అక్టోబర్లో ఇజ్రాయెల్పై హమాస్ జరిపిన మెరుపు దాడికి ప్రతిస్పందనగా గాజా నగరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ యుద్ధంతో గాజా నగరాలు నామరూపాల్లేకుండా పోయాయి. భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంది. ఇప్పటివరకు దాదాపు 80వేల ఇళ్లు ధ్వంసమయ్యాయి. వీటిని పునర్నిర్మించాలంటే బిలియన్ డాలర్లు అవసరమని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. అక్టోబర్7 ఇజ్రాయెల్పై హమాస్ జరిపిన మెరుపు దాడిలో 1200మంది ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ జరిపిన ప్రతిదాడుల్లో ఇప్పటివరకు 41 వేలకుపైగా పాలస్తీనీయన్లు చనిపోగా.. 95 వేల మంది గాయపడ్డారు. భవన శిథిలాల కింద మరో 10 వేల మృతదేహాలు ఉండొచ్చని అంచనా. ఈ యుద్ధంలో గాజాలో 80 వేల ఇళ్లు ధ్వంసమైనట్లు గాజా అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. 18.5బిలియన్ డాలర్ల (రూ.1.53లక్షల కోట్ల) మేర ఆస్తి నష్టం సంభవించింది. 4కోట్ల టన్నుల శిథిలాలు పేరుకుపోయాయని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. వీటిని తొలగించేందుకే 15ఏళ్ల సమయం పట్టడంతోపాటు 50- 60 కోట్ల డాలర్లు ఖర్చవుతుందని లెక్కకట్టింది. ఐరాస నివేదిక ప్రకారం దాదాపు 19 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. గాజా పునర్నిర్మాణానికి 2040వ ఏడాది వరకు లేదా మరిన్ని దశాబ్దాల సమయం పడుతుందని తెలుస్తోంది.

## ఐఎంజీ భూముల కేటాయింపు కేసు...

# అక్రమాలపై ఆధారాల్లేవు

● కేటాయింపులు రద్దు చేసిన 9ఏళ్ల తర్వాత పిటీషన్లు వేసిన సీనియర్ జర్నలిస్టు ఏబీకే ప్రసాద్, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ● ఇదే అంశంపై జగన్ తల్లి విజయలక్ష్మి కేసు కొట్టేసిన కోర్టు ● తాజా కేసుల్లోనూ తెలంగాణ హైకోర్టు సంచలన నిర్ణయం



హైదరాబాద్, తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్న సమయంలో ఐఎంజీ అనే సంస్థకు కేటాయించిన భూములపై విచారణ చేయాలని దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. అక్రమాలు జరిగాయనడానికి ఆదారాల్లేవని హైకోర్టు స్పష్టం చేసింది. ఐఎంజీ భరత అనే సంస్థకు చంద్రబాబు ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం ద్వారా భూములు కేటాయించింది. క్రీడా సంబంధిత అంశాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచేందుకు అమెరికాకు చెందిన ఐఎంజీ కంపెనీ సబ్సిడరీ అయిన ఐఎంజీ భరతకు భూములు కేటాయించారు. తర్వాత చంద్రబాబు ఓడిపోయారు. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ కేటాయింపుల్ని రద్దు చేశారు. అయితే ఆ భూముల కేటాయింపులో అక్రమాలు జరిగాయని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఈ భూములు కేటాయింపులపై విచారణ చేయించాలని 2012లో హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిని సీనియర్ జర్నలిస్టు ఏబీకే ప్రసాద్ , వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, న్యాయవాది శ్రీరంగారావు దాఖలు చేశారు. అంటే భూముల కేటాయింపులు కూడా రద్దు చేసిన తొమ్మిదేళ్ల తర్వాత అక్రమాలని పిటిషన్లు వేశారు. వీటిని ఇటీవల తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా చంద్రబాబు హయాంలో మంత్రిగా ఉన్న పి.రాములు కూడా ఇంప్లీడ్ అయి వాదనలు వినిపించారు. నిజానికి ఇదే అంశంపై మాజీ సీఎం జగన్ తల్లి విజయలక్ష్మి, కాంగ్రెస్ నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి దాఖలు చేసిన కేసులను న్యాయస్థానాలు గతంలో కొట్టేశాయి. అయితే ఆ విషయాలను దాచి పెట్టి మరోసారి పిటిషన్లు వేశారని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. భూముల కేటాయింపులు కూడా రద్దు అయ్యాయని..ఆ భూములన్నీ ప్రభుత్వం వద్దనే ఉన్నాయన్నారు. 21 ఏళ్ల క్రితం మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయానికి ఇప్పుడు దర్యాప్తు కోరడం పూర్తిగా రాజకీయ పరమైన కోణమేనని దురుద్దేశంతో దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేయాలని రాములు తరపు లాయర్ వాదించారు. భూములు కేటాయింపులో ఎలాంటి అక్రమాలు జరిగాయో చూపించలేకపోవడంతో గతంలో కూడా కోర్టులు కొట్టి వేశాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక విచారణలో ఏమైనా అక్రమాలు జరిగినట్టు తేలితే సీబీఐతో దర్యాప్తు చేయించేందుకు సిద్ధమని కేంద్రం తెలిపింది. అయితే ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పిటిషన్లను కొట్టి వేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. ఐఎంజీ భూముల పేరుతో చంద్రబాబు, టీడీపీపై విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తున్నాయి. గతంలో కోర్టులు కొట్టి వేసినా పిటిషన్లు దాఖలు చేస్తూ.. కోర్టుల్లో వాదించే వాదనలను హైలెట్ చేస్తూ.. వస్తున్నారు. నిజానికి ఒప్పందాన్ని వైఎస్ రద్దు చేయడంతో ఒక్క ఎకరం కూడా ఆ సంస్థకు పోలేదు. అయినా అక్రమాలు జరిగాయని రాజకీయ ఆరోపణలకు కోర్టుల్ని వేదికగా చేసుకుంటున్నారని టీడీపీ నేతలు ఎదురుదాడి చేస్తూ వస్తున్నారు.

# ఆస్ట్రేలియాలో పాలస్తీనా మద్దతుదారుల నిరసన



మెల్బోర్న్: ఆస్ట్రేలియాలో 'డిఫెన్స్ ఎక్స్పో'కు వ్యతిరేకంగా పాలస్తీనా మద్దతుదారులు నిరసనకు దిగారు. పాలస్తీనా-ఇజ్రాయెల్ యుద్ధం విషయంలో ఆస్ట్రేలియా తన స్టాండ్ మార్చుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. అయితే నిరసనకారులపై మెల్బోర్న్ పోలీసులు లాఠీలు ఝులిపించారు. దొరికినవాళ్లు దొరికినట్టే తీవ్రంగా కొట్టారు. స్పాంజ్ గ్రెనేడ్లు, టియర్ గ్యాస్, ఫ్లాష్ బ్యాంగ్ పరికరాలు, స్ప్రేలను ప్రయోగించారు. మెల్బోర్న్లో నిర్వహిస్తున్న 'ల్యాండ్ ఫోర్సెస్ 2024' ప్రదర్శన (డిఫెన్స్ ఎక్స్పో) ను అడ్డుకోవాలని స్టూడెంట్స్ ఫర్ పాలస్తీనా అండ్ డిస్రప్ట్ వార్ గ్రూపులు ఇటీవల పిలుపునిచ్చాయి. విద్యార్థి సంఘాల పిలుపు మేరకు సుమారు 1200 మంది ఈ నిరసనలో పాల్గొన్నారు. పాలస్తీనా జెండాలు చేతపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



# జగన్ మారడు- మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** పచ్చకామర్లు వచ్చిన వాళ్ళకి లోకమంతా పచ్చగా కనబడుతుందనే సామెత వైసీపీ నాయకులకి కరెక్ట్ గా సరిపోయిందని ఆంధ్రప్రదేశ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యంగంగా అన్నారు. ఓ స్వాతంత్ర్య సమరయోధుడు జైల్లో ఉంటే ఎంతో బాధపడిపోతారో అంతగా జగన్ భాధపడిపోయారని, మాజీ ఎంపీ నందిగం సురేష్ ను పరామర్శించడానికి చాలా అర్జెంట్ గా జైలుకు వెళ్లాలా? అని వైసీపీ నాయకులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. వరదలు వచ్చి విజయవాడ ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని, అలాంటి వారి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారికి చేతనైన సహాయం చేయాల్సింది పోయి మాజీ సీఎం వైఎస్ జగన్ జైల్లో ఊచలు లెక్కపెడుతున్న వైసీపీ నాయకుడు నందిగం సురేష్ ని పరామర్శించడానికి వెళ్లారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ తీరుపై విరుచుకుపడ్డారు. విపత్తుల సమయంలో వరద బాధితులకి అందరూ వారికి చేతనైన సహాయం చేస్తుంటే అవేమి పట్టనట్లు మాజీ సీఎం జగన్ జైలుకు వెళ్లి వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్ ని పరామర్శించడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారో మాకైతే అర్థం కావడం లేదని, ఆయన వ్యవహారం గురించి వైసీపీ నాయకులు ఏమైనా తెలిస్తే ప్రజలు కొంచెం వివరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యంగంగా అన్నారు.ప్రకాశం బ్యారేజ్ ను పడవలతో ఢీ కొట్టి వాటిని కూల్చేయడానికి వైసీపీ నాయకులు కుట్రపన్నారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు.

# వరద బాధితులకు భారీ విరాళాలు

● ఉద్యోగుల సంఘాలు, ప్రముఖ వ్యాపారవేత్తలు, సంస్థల విరాళాలు అందజేత ● సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందజేస్తున్న పలువురు ● మంత్రి లోకేష్ను కలిసి చెక్కులు అందజేసిన మరికొందరు



అమరావతి: వరద బాధితుల కోసం ఏపీ విద్యుత్ ఇంజనీర్ల అసోసియేషన్, విద్యుత్ ఉద్యోగుల ఐకాస భారీ విరాళం ప్రకటించింది. 10 కోట్ల 61 లక్షల 18 వేల 694 రూపాయల విరాళాన్ని సీఎం చంద్రబాబును కలిసి చెక్కు రూపంలో అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా వారిని అభినందించారు. కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద బాధితుల కోసం రూ.3 కోట్లు విరాళం ప్రకటించింది. సీఈఓ కబ్ డాంగ్ లీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కును అందచేశారు. ఉదారంగా భారీ విరాళం ఇచ్చిన వారిని సీఎం చంద్రబాబు అభినందించారు. వరద బాధితుల సహాయార్థం నారాయణ విద్యా సంస్థలు రూ.2.50 కోట్లు విరాళం ఇచ్చాయి. వరద సాయం చెక్కును సీఎం చంద్రబాబుకు అందచేశారు. సీఎంను కలిసిన వారిలో ఆ సంస్థ ప్రతినిధులు వి. సింధూరా, పి.శరణి, పునీత్, ప్రేమ్ సాయి ఉన్నారు. విరాళం ఇచ్చిన నారాయణ విద్యా సంస్థలను సీఎం చంద్రబాబు అభినందించారు. వరద బాధితుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయ నిధికి దేవీ సీ ఫుడ్స్ రూ.2 కోట్లు విరాళం అందించింది. సాయానికి సంబంధించిన చెక్కును నారా చంద్రబాబునాయుడు కు దేవీ సీ ఫుడ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పోట్రు బ్రహ్మానందం, రమాదేవి అందచేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో భాగంగా తమ వంతు సాయంగా అవంతి ఫీడ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి ఇంద్రకుమార్, అల్లూరి నిఖిలేష్ లు రూ.2 కోట్లు విరాళం అందించారు. సీఎం చంద్రబాబునాయుడు ఈ చెక్కును స్వీకరించారు. వరద బాధితుల సహాయార్థం సౌత్ కొరియాకు చెందిన ఎల్.జీ కంపెనీ గ్లోబల్ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ పాల్ కౌన్ రూ.2 కోట్లు విరాళంగా ప్రకటించారు. సంబంధించిన చెక్కును బుధవారం సీఎం చంద్రబాబును కలిసి అందచేశారు.

ఎకోరెన్ ఎనర్జీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎర్నేని లక్ష్మీ ప్రసాద్ వరద బాధితుల సహాయార్థం రూ.1 కోటి విరాళాన్ని చంద్రబాబుకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయనను సీఎం చంద్రబాబు అభినందించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఇస్కాన్ యుఎస్ఎ వారి సౌజన్యంతో 10 వేల కిట్లు ప్రొటీన్ ఫుడ్ ఐటెమ్స్ ను సిద్ధం చేశారు. ఈ కిట్లను చంద్రబాబునాయుడుకు ఇస్కాన్ యుఎస్ఎ ప్రతినిధులు అందించారు.వరద బాధితులను ఆదుకునేందుకు మరికొందరు ముందుకొచ్చారు. సచివాలయంలోని 4వ బ్లాక్ లో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి దాతలు చెక్కులు అందజేశారు. నెక్కంటి సీ ఫుడ్స్ రూ.1 కోటి విరాళం డిక్సన్ గ్రూప్ తరపున రూ.1 కోటి చెక్ ను కంపెనీ ప్రతినిధులు అందించారు. మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దామచర్ల సత్య ఆధ్వర్యంలో సంధ్యా ఆక్వా రూ.1 కోటి, కొండేపి నియోజకవర్గం ప్రజలు రైతులు తరపున రూ.6.80 లక్షలు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.25 లక్షలు, రేస్ పవర్ సంజయ్ గుప్తా రూ.25 లక్షలు.ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు కు చెందిన డాక్టర్ కేవి సుబ్బారెడ్డి రూ.11 లక్షలు.

హీరో సాయి ధరమ్ తేజ్ రూ.10 లక్షలురక్ష హాస్పిటల్స్ నాగరాజు రూ. 5 లక్షలు, ముప్పవరపు వీరయ్య చౌదరి రూ.5 లక్షలు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో ఆల్ఫా ఇన్స్టిట్యూట్ రూ. 5 లక్షలు, రైతులు మరియు కార్యకర్తలు కలిసి రూ.5 లక్షలు చదలవాడ చంద్రశేఖర్ రూ. 3 లక్షలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ది వంశీ కృష్ణ, పెద్ది విక్రమ్ కలిసి రూ.3 లక్షలు భీమవరపు శ్రీకాంత్ రూ.2 లక్షలు, ఆశా బాల రూ.1.8 లక్షలు, జర్నలిస్టు జాఫర్ రూ. 1 లక్ష, వి. జ్యోతి రూ. లక్ష విరాళం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు పెద్ద మనసుతో సహాయం చేసిన అందరికీ మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.







# రోడ్డు ప్రమాదంలో 7 గురు కూలీల మృతి

● బాధిత కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.
● దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపె
●మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** మంగళవారం రాత్రి దేవరపల్లి మండలం, చిలకావారిపాకలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ బోల్తా పడిన రోడ్డు ప్రమాదం లో నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గము నకు చెందిన రోజువారి కూలీలు 7 గురు మరణించడం అత్యంత బాధాకరమని దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్త విన్న తరువాత నా మనసు కలచివేసిందని, ఈ విషయమై బాధిత కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తున్నానన్నారు. వీరి కుటుంబాలకు భగవంతుడిని మనోధైర్యాన్ని ప్రసాధించాలని ప్రార్థిస్తున్నానన్నారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సేవలపై మంత్రి దుర్గేష్ ఆరా తీశారు. మంచి వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. జీడిపిక్కల లోడ్?తో లారీ వెళుతుండగా అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.


# వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** విజయవాడ పశ్చిమ లోని ముంపు బాధితులకు గుంటూరు ఎమ్మెల్యే గల్లా మాధవి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి బుధవారం కామకోటి నగర్ లో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గల్లా మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందన్నారు. ఎన్నడూ లేని విధంగా విజయవాడను వరద ప్రభావితం చేయడం దురదృష్టకరమన్నారు. ఆరోగ్యపరంగా, ఆహారపరంగా, బాధితులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. బాధితులకు నిత్యవసర సరుకులతో పాటుగా మందులను కూడా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు సత్యవాణి, శివలీల, వేపాటి పద్మ , 39 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏడు నెలలుగా ఆగిపోయిన జీతం విడుదల

● ఉప ముఖ్యమంత్రివర్యులు దృష్టికి రాగానే సమస్య తక్షణ పరిష్కారం ● రూ.30 కోట్లు వేతన బకాయిలు విడుదల
● శ్రీ సత్యసాయి వాటర్ సప్లై స్కీంలో 536 మంది కార్మికుల సమస్యకు పరిష్కారం




**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే పథకం సాగుతోంది. ఇందులో పని చేసే 536 మంది కార్మికులకు 7 నెలలుగా జీతాలు అందటం లేదు. 536 మంది కార్మికుల సమస్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి రాగానే పరిష్కారం లభించింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో పని చేస్తున్న 536 మంది కార్మికుల ఏడు నెలల జీతాలు బకాయిలు చెల్లింపుపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆర్థిక శాఖ అధికారులతో మాట్లాడారు. బకాయిలకి సంబంధించి రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి బి.ఆర్.ఓ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి జీవో విడుదల చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి 1341 గ్రామాల్లో, సుమారు 20 లక్షల జనాభాకు ఈ స్కీం ద్వారా తాగు నీరు అందుతోంది. ఈ స్కీం నిర్వహణకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే 536 మంది కార్మికులకు ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల నుంచి వేతనాలు నిలిచిపోయాయి. రూ.30 కోట్ల మేర పెండింగ్ వేతనాలు ఆగిపోయాయి. కార్మికులు విధులకి దూరంగా ఉన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు దృష్టికి రాగానే గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ అధికారులను ఆరా తీశారు. ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడారు. రూ.30 కోట్లను వేతనాల కోసం విడుదల చేసేందుకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. కార్మికుల వేతన బకాయిల సమస్యపై సత్వరమే స్పందించిన ఆర్థిక, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ విభాగాలు సానుకూల దృక్పథంతో పని చేసేలా దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు.

# వాళ్లలో మనో ధైర్యం కల్పించండి

● ఆహారం, నీరు, పాలు క్రమం తప్పకుండా ఇవ్వండి
● రైతన్నలపై ప్రత్యేక దృష్టి పెట్టండి..



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ తో పాటు ఆర్మీ బృందాల సేవలను కూడా వినియోగించుకొని ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. నివాస సముదాయాలను వరద చుట్టుముట్టిన చోట్ల అక్కడి ప్రజలకు తగిన ఆహారం, నీరు, పాలు అందించాలని కోరారు. ఏలేరు వరదతో పంటలు కోల్పోయిన రైతులతో ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం మాట్లాడుతూ ధైర్యం చెప్పాలని సూచించారు. ఏలేరు వరద ఉధృతిపై కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఇవాళ ఉదయం ఫోన్ ద్వారా వరద పరిస్థితిపై పవన్ కల్యాణ్ చర్చించారు.. ఎగువన కురిసిన భారీ వర్షాల మూలంగా ఏలేరు, తాండవ రిజర్వాయర్లకు ఇన్ ఫ్లో ఎక్కువగా ఉండడంతో జిల్లా వ్యాప్తంగా 62వేల ఎకరాలు ముంపునకు గురయ్యాయని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. గండ్లు పడటం, రహదారులపైకి నీటి ప్రవాహం చేరటం వల్ల పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లో పిఠాపురం %-% రాపర్తి, పెద్దాపురం %-% గుడివాడ, సామర్లకోట %-% పిఠాపురం మార్గాల్లో రాకపోకలు స్తంభించాయని వివరించారు. గొల్లప్రోలు దగ్గర జాతీయ రహదారిపై ప్రవాహం ఎక్కువగా ఉన్నందున వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు. వరద పీడిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు అవసరమైన పడవలు, సహాయక బృందాలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని వివరించారు. ఇక, ఏలేరుకి వరద ఉధృతి క్రమంగా తగ్గుముఖం పడుతోందని డిప్యూటీ సీఎంకు కలెక్టర్ వివరించారు. బుధవారం ఉదయం 8 గంటలకి 12,567 క్యూసెక్కుల ఇన్ఫ్లోకి వచ్చేసిందని తెలిపారు. జలాశయం పూర్తి సామర్థ్యం 24.11 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 22.16 టీఎంసీలుగా ఉందని వివరించారు. నాలుగు గేట్లు ఎత్తినట్లు చెప్పారు. కాగా, నివాస సముదాయాలను వరద చుట్టుముట్టిన చోట్ల అక్కడి ప్రజలకు తగిన ఆహారం, నీరు, పాలు అందించాలని ఆదేశించారు. ఏలేరు వరదతో పంటలు కోల్పోయిన రైతులతో ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం మాట్లాడుతూ ధైర్యం చెప్పాలని పవన్ కోరారు.

# ఏపీలో దుర్మార్గపు పాలన-జగన్

● సురేష్ పై అక్రమ కేసు ● అప్పటి కేసులో సురేష్ లేరు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఇంత దుర్మార్గ పాలన ఏపీలో ఎన్నడూ లేదని చంద్రబాబు సర్కార్పై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. టీడీపీ కార్యాలయం దాడి కేసులో అరెస్టై గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్ ను బుధవారం జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మళ్లీ మేం అధికారంలోకి వస్తామని, ఇదే జైలుకి మీతో సహా మీ నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు..అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ%ౌ% అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. 'చంద్రబాబు నిర్లక్ష్యంతో విజయవాడ అతలాకుతలమైంది. బాబు తప్పిదాలను డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులని, నాలుగేళ్ల క్రితం నాటి కేసును తెరపైకి తెచ్చారు. సిట్టింగ్ సీఎంను టీడీపీ నేత దారుణంగా బోసుడీకే అని దూషించారు. సీఎంగా నన్ను దూషించినా బాబులా కక్ష సాధింపునకు దిగలేదు. 41 ఏ కింద నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశపెట్టాం" అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. "నాడు జరిగిన ఘటనలో నందిగం సురేష్ ఉన్నాడా ?. సీసీ ఫుటేజ్లో ఎక్కడైనా నందిగం సురేష్ కనబడ్డాడా ?. చంద్రబాబు తప్పుడు సాంప్రదాయానికి నాంది పలుకుతున్నావ్. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. ఇదే తప్పుడు సాంప్రదాయం ఒక సునామీ అవుతుంది. మీరూ, మీ నాయకులకు ఇదే గతి పడుతుంది.. ఇదే జైల్లో ఉంటారు. రెడ్బుక్ పెట్టుకోవడం ఏదో ఘనకార్యం కాదు. పాలన గాలికొదిలేసి రెడ్బుక్పైనే బాబు దృష్టి పెట్టాడు. ప్రజా సమస్యలపై దృష్టి లేదు." అంటూ జగన్ దుయ్యబట్టారు.

# రిజిస్ట్రేషన్ శాఖ ప్రజాహిత నిర్ణయాలు

● ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ● కార్డ్ ప్రైమ్ 2.0 విధానం రద్దు ● సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు
● సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దర్బార్ విధానానికి స్వస్తి ● మళ్ళీ నాసిక్ స్టాంపులు







**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** గత ప్రభుత్వ హయాంలో రిజిస్ట్రేషన్ శాఖ తీసుకున్న నిర్ణయాలు వికటించడంతో కొత్త ప్రభుత్వం వాటిల్లో మార్పులు తీసుకువస్తోంది. రెండు నెలల వ్యవధిలో తీసుకున్న ఈ నిర్ణయాల పట్ల వివిధ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికలకు ముందు అమలులోకి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ఆ ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణమైంది. ప్రజల మనోభావాలకు ప్రాధాన్యతనిచ్చిన కూటమి ప్రభుత్వం మొదటి మంత్రి వర్గ సమావేశంలోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసింది. ఆస్తుల వివాదాల పరిష్కారం న్యాయ వవస్థ నుంచి మినహాయించి ప్రభుత్వ అధికారికి అప్పగించే ఈ చట్టం పట్ల ప్రజలు ఆందోళన చెందారు. ప్రభుత్వ అధికారి పాలకుల ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉండటంతో తమ అస్తులకు భద్రత ఉండదనే భయం ప్రజల్లో ఏర్పడింది. ఆ భయమే గత ప్రభుత్వ ఓటమికి కారణమైంది. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గుర్తించిన కూటమి ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసింది. ఆ తరువాత ప్రజలకు మరీ ఇబ్బంది కలిగించిన విధానం కార్డ్ ప్రైమ్ 2.0. రిజిస్ట్రేషన్ల కోసం ఈ విధానాన్ని గత సెప్టెంబరు 1 నుంచి అమలు చేస్తోంది. ఇక్కడ దరఖాస్తుదారులే స్వయంగా డాక్యుమెంటు రూపొందించుకోవాలి. రిజిస్ట్రేషన్ శాఖ వెబ్సైట్కు వెళ్లి దరఖాస్తు చేసుకోవడానికి లాగిన్ కావాలి. అందులో ఏ రకమైన డీడ్ రాయించుకోవాల్సి ఉంటుందో, దానికి సంబంధించిన ఫార్మాట్ను ఎంపిక చేసుకొని, ఆ వివరాలు నమోదు చేసి, దానిని సబ్ రిజిస్ట్రార్కు లింకు రూపంలో పంపించాలి. సబ్ రిజిస్ట్రార్ దానిని పరిశీలించిన తరువాత ఏవైనా సవరించాల్సి ఉంటే తిరిగి దరఖాస్తుదారుడికి మెయిల్ ద్వారా లింక్ పంపుతారు. వాటిని కూడా సరిచేసి లింక్ ద్వారానే మళ్లీ సబ్ రిజిస్ట్రార్కు పంపితే దానిని ఆయన ఓకే చేసిన తరువాత, పార్టీలు వేలిముద్ర వేస్తే సరిపోతుంది. రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయానికి వెళ్లి వేలిముద్ర వేయొచ్చు. సంతకాలతో సంబంధం ఉండదు. ఆ తరువాత సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంటును పీడీఎఫ్ రూపంలో దరఖాస్తుదారుడి మెయిల్కు పంపిస్తారు

**ప్రజల సెంటిమెంట్ కు భిన్నంగా కొత్త విధానం :** ఈ విధానంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లతో కూడిన డాక్యుమెంట్లు ఉండవు. అయితే ప్రజలు డాక్యుమెంట్లు మాన్యువల్ స్టాంపు పేపర్ల మీద ఉండాలని కోరుకుంటున్నారు. అలాగే డాక్యుమెంటు రైటర్ ద్వారా రూపొందించే డాక్యుమెంటులో ఆస్తి తమకు ఎలా వచ్చిందన్న స్వభావం సమగ్రంగా ఉంటుంది. అయితే కొత్త విధానంలో డాక్యుమెంటులో అమ్మిన వ్యక్తి, కొన్నవ్యక్తి వివరాలు, విస్తీర్ణం, సర్వే నెంబరు, హద్దులు వంటివి మాత్రమే ఉంటాయి. స్వభావం, ఆస్తి మూలాలకు సంబంధించిన వివరాలు లేకపోవడంతో ప్రజలు నూతన విధానంపై విముఖత వ్యక్తం చేశారు. ఆస్తికి సంబంధించిన డాక్యుమెంటును రిజిస్ట్రేషన్ శాఖ దరఖాస్తుదారులకు పీడీఎఫ్ రూపంలో పంపుతున్నారు. దానిని ఎన్ని కాపీలైనా ప్రింట్ చేసుకోవచ్చు. ఇలా తీసుకొన్న కాపీలను వేర్వేరు వ్యక్తులకు విక్రయించి మోసాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని ఈ విధానాన్ని వ్యతిరేకించిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, డాక్యుమెంట్ రైటర్లు ప్రచారం చేశారు. దీనితో అనేక మంది కొనుగోలుదారులు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లు ఉండని కారణంగా రిజిస్ట్రేషన్లు వాయిదా వేసుకున్నారు. తమ వ్యతిరేకతను గత ఎన్నికలో ఓటు రూపంలో చూపించారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం కార్డ్ ప్రైమ్ 2.0 విధానాన్ని రద్దు చేసింది. కొనుగోలుదారులకు ఈ స్టాంపింగ్ విధానంలో రూపొందిచిన డాక్యుమెంట్లు ఇస్తోంది.

**ఈ స్టాంపుల పట్ల కూడా వ్యతిరేకత :** రిజిస్ట్రేషన్ల వ్యవహారాలకు సంబంధించి... నాన్ జ్యుడీషియల్ స్టాంప్ల కొరత, నకిలీ స్టాంప్ల విక్రయం, ట్యాంపరింగ్... వంటి సమస్యలు అధికంగా ఉండటంతో గత ఏడాది ఏప్రిల్ 21న ఈ- స్టాంపింగ్ విధానాన్ని వైసీపీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది.. నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ల కన్నా, వీటి వల్ల ఎక్కువ లాభాలు ఉన్నాయని అప్పటి ప్రభుత్వం చెప్పింది. అయితే ఈ స్టాంపుల డిజైన్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అయింది. అవి పలచగా ఉన్నాయని, ఎక్కువ కాలం నిలవవనే అభిప్రాయం వ్యక్తం అయింది. వీటిన్నంటి కంటే నాన్ నాన్ జ్యుడీషియల్ స్టాంపు ఎన్నో సంవత్సరాల నుంచి కొనసాగుతుంది. ఆ డాక్యుమెంట్లను ప్రజలు ఎక్కువగా ఆదరించారు. ఈ స్టాంపుల విధానం అమలులోకి వచ్చినా, ప్రజలు నాన్ జ్యుడీషియల్ స్టాంపుల పట్లనే ఎక్కువ ఆసక్తిని కనపరిచారు. ప్రజల మనోభావాలను గౌరవించిన కూటమి ప్రభుత్వం మళ్లీ నాన్ జ్యుడీషియల్ స్టాంపుల విక్రయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. నాసిక్ లో ముద్రితమయ్యే వీటిని అక్కడి నుంచి తీసుకువచ్చి అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకుంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎన్ని స్టాంపులు అవసరం అవుతాయనే దానిపై జిల్లాల వారీగా వివరాలు సేకరించారు. ఇప్పటికే 11.38 లక్షల స్టాంపులకు ఇండెంట్ పెట్టారు. ఈ స్టాంపుల పట్ల ప్రజల మనోభావాలను రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు కూటమి ప్రభుత్వానికి వివరించడంతో ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుని నాన్ జ్యుడీషియల్ స్టాంపుల విక్రయాలకు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే అవి అందుబాటులోకి రానున్నాయి

**సచివాలేయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు** గత ప్రభుత్వం 2020 డిసెంబరు 21న ఈ విధానం అమలులోకి తీసుకువచ్చింది. ప్రజలు వీటిల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోడానికి ఆసక్తి చూపకపోవడంతో ఉన్నతాధికారులు టార్గెట్లు పెట్టి మరీ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేయించడానికి ప్రయత్నించారు. సచివాలయాల్లో పని చేసే కార్యదర్శులకు శిక్షణ ఇచ్చినా, కొంత మంది బదిలీ కావడం, మరి కొంత మంది ఆసక్తి చూపకపోవడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగలేదు. రెండేళ్లలో సుమారు 3,700 గ్రామ సచివాలయాల్లో ఈ విధానం ప్రారంభించగా.. ఇప్పటి వరకూ 5,000 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయని అధికారులు అంటున్నారు. దీనివల్ల అదనపు ఖర్చు, మ్యాన్ పవర్ వేస్టేజ్ తో పాటు సాంకేతిక సమస్యలు వస్తున్నాయని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమీక్షలో వివరించడంతో ఆ విధానాన్ని నిలిపివేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని దర్బార్ విధానానికి స్వస్తి** ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మిగిలిన సిబ్బంది వేర్వేరు గదుల్లోనూ, సబ్ రిజిస్ట్రార్ ఒక ప్రత్యేక వేదికపైనున్న(కోర్టుల్లో ఉన్న రీతిలో) సీటుపై ఆశీనులవుతున్నారు. కొనుగోలుదారులు ఎవరైనా సబ్ రిజిస్ట్రార్ సీటు ముందు నిలబడి తమ పనులు చేయించుకునే పరిస్థితి ప్రస్తుతం ఉంది. ఎప్పుడో బ్రిటీష్ కాలం నుంచి కొనసాగుతున్న ఈ విధానం సరైంది కాదని, సబ్ రిజిస్ట్రార్ కూడా ప్రజలు, అక్కడి పని చేసే సిబ్బందికి అందుబాటులో ఉండే విధంగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇంకా ఇది అమలులోకి రాలేదు. మొత్తం మీద రిజిస్ట్రేషన్ శాఖ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందుబాటులో, వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటోంది.

# వరద బాధితులకు నిత్యావసరాలు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :** ఈ రోజు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్ వించిపేట గాంధీ బొమ్మ సెంటర్, బాబుల్ ఉలూమ్ మసీదు నందు ఒంగోలు మర్కజ్ మస్జీద్ వారి సహకారంతో వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేసిన శాసనమండలి మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు జనాబ్ ఎమ్.ఏ. షరీఫ్ గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్. బేగ్ గారు, టిడిపి జాతీయ కార్యాలయం రిసెప్షన్ ఇంచార్జ్ హస్సన్ బాషా గారు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ గారు, ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫ్ఫర్ బేగ్ గారు మరియు మస్జీద్ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అగ్రరాజ్యం

# నీదా? నాదా?

### వాడీ వేడీగా...ట్రంప్ వర్సెస్ హారిస్ డిబేట్

### హారిస్‌లో దృఢవిశ్వాసం

### ఆధిక్యం కోసం ట్రంప్ అసంబద్ధ వాదనలు

**అమెరికా అధ్యక్ష అభ్యర్థుల మధ్య బిగ్ డిబేట్ రసవత్తరంగా సాగింది. ఇద్దరి మధ్య జరిగిన తొలి డిబేట్పై రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇది ఇప్పటివరకు జరిగిన అత్యుత్తమ చర్చ అని ట్రంప్ పేర్కొన్నారు. "ఎప్పటికీ ఇది అత్యుత్తమ చర్చల్లో ఒకటిగా నేను భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. కమలా హ్యారిస్, ట్రంప్.. ఇరువురి షేక్హ్యాండ్తో ఈ చర్చ ప్రారంభమైంది. 2016 తర్వాత ఇద్దరు అమెరికా అధ్యక్ష అభ్యర్థులు కరచాలనం చేసుకోవడం ఇదే తొలిసారి. ఇద్దరు అభ్యర్థులు ఒకరినొకరు ముఖాముఖి కలుసుకోవడం కూడా తొలిసారి. ఈ చర్చ.. అనంతరం పరస్పర విమర్శల దాడితో కొనసాగింది.**

అమెరికా అధ్యక్ష పోరుకు ముందు అభ్యర్థుల మధ్య కీలక డిబేట్ జరిగింది. ఆర్థిక విధానాలు, ట్యాక్స్, వలసలపై ట్రంప్, కమలాహారిస్ మధ్య మాటల యుద్ధం జరిగింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో పాటు ఆఫ్ఘనిస్తాన్లో అమెరికా బలగాల ఉపసంహరణపై ఇరివురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. తమను తాము కాపాడుకునే హక్కు ఇజ్రాయెల్కు ఉందని హారిస్ వాదించగా.. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో అమెరికన్ల సొమ్మును బైడెన్ వృధా చేశాడంటూ ట్రంప్ విరుచుకుపడ్డారు. ట్రంప్కి ఏ ప్లానూ లేదని కమలా హారిస్ అనడంతో.. హారిస్కి కూడా ప్లాన్ లేదనీ, ఆమె, బైడెన్ను కాపీ కొడుతోందని ట్రంప్ అన్నారు. కమలా హారిస్ ఒక మార్క్సిస్ట్ అన్న ట్రంప్.. ప్రమాదకరమైన పాలసీతో దేశాన్ని నాశనం చేయాలనుకుంటున్నారని ట్రంప్ టార్గెట్ చేశారు. ఇలా ఈ డిబేట్ హాట్ హాట్గా సాగింది. కమలాహారిస్ బైడెన్ను వ్యతిరేకిస్తారని.. ఆయన నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారని ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీనికి అంతే దీటుగా బదులిచ్చారు కమల. "నేను జో బైడెన్ను కాదు. ట్రంప్ను కాదు. నేను మన దేశానికి కొత్తతరం నాయకత్వాన్ని అందిస్తున్నాను" అంటూ సమాధానమిచ్చారు. ఇక, జోబైడెన్పై ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించడంతో.. "మొదట మీకో విషయం చెప్పాలనుకుంటున్నాను. మీరు నాపై పోటీ చేస్తున్నారు.. జోబైడెన్పై కాదు" అంటూ మండిపడ్డారు.

### ట్రంప్ గెలిస్తే.. మహిళల శరీరాలపై హక్కు కోల్పోతారు


అమెరికాకు మళ్లీ డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైతే మహిళల శరీరాలపై హక్కలను శాసించేలా ప్రభుత్వాలు తయారవుతాయని వైస్ ప్రెసిడెంట్ కమలాహారిస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్లో పోటీలో నిలిచిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ మధ్య వాడివేడిగా చర్చ జరిగింది. ముఖ్యంగా నేషనల్ అబార్షన్ చట్టంపై ఇద్దరూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుప్పించుకున్నారు. ఈ అంశంపై స్పందించిన ట్రంప్.. డెమోక్రాట్ల మనస్సులు రాడికల్ మయం అయ్యాయంటూ వ్యాఖ్యానించారు.

అబార్షన్ రైట్స్కు సంబంధించి సుప్రీం తీర్పుపై మండిపడ్డ కమలా.. ట్రంప్ అనుకూల జస్టిస్ వచ్చేలా చక్రం తిప్పారని అన్నారు. ట్రంప్ మళ్లీ అధికారంలోకి వస్తే నేషనల్ అబార్షన్ హక్కులపై బ్యాన్ పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అమెరికన్లు తమ శరీరం సహా తమ రీప్రొడక్టివ్ సిస్టమ్కు సంబంధించి నిర్ణయాలు తమవై ఉంటాయని భావిస్తారని.. ట్రంప్ మాత్రం ఆ పరిస్థితి లేకుండా చేస్తారని హెచ్చరించారు. అమెరికన్ల శరీరాలకు సంబంధించి ప్రభుత్వ నిర్ణయాలు ఉండకూడదన్నారు. అబార్షన్ బిల్లు విషయంలో ట్రంప్ అన్నీ అసత్యాలే చెబుతున్నారని అన్నారు.

### హారిస్ వస్తే ఇజ్రాయెల్ ఉండదు..

ఇజ్రాయెల్ విషయంలో కమలాహారిస్ మొదటి నుంచి వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నారని ట్రంప్ దుయ్యబట్టారు. ఆమె అధ్యక్షురాలుగా ఎన్నికైతే రెండేళ్లలోనే తన విధానాలతో ఇజ్రాయెల్ లేకుండా చేస్తారని మాజీ ప్రెసిడెంట్ విమర్శించారు. ❑



### అమెరికన్లను ట్రంప్ చైనాకు అమ్మేస్తారు

ఈ వ్యాఖ్యలపై ఘాటుగా బదులిచ్చిన హారిస్.. మళ్లీ ట్రంప్ వస్తే అమెరికన్లను చైనాకు అమ్మేస్తారని అన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ తన లంచ్లోకి ట్రంప్ను ఆరగించేస్తారంటూ వ్యంగాస్త్రాలు సంధించారు.

### ట్రంప్ మెతక వైఖరితో డ్రాగన్ కోరలు

చైనా విషయంలో నాడు ట్రంప్ మెతక వైఖరి అవలింబించడం వల్లే నేడు డ్రాగన్ కోరలు చాస్తోందని కమల విమర్శించారు. ఎకనమిక్ పాలసీలపై మాట్లాడిన హారిస్.. దేశంలోని ఎకనమిస్టులు అందరూ తనకే మద్దతుగా ఉన్నారని చెప్పారు. ట్రంప్కి మాత్రం దేశంలోని బిలయనీర్లు మాత్రమే సపోర్ట్ చేస్తున్నారని విమర్శించారు. తన విధానాలతోనే అమెరికా తిరిగి ఆర్థికంగా పుంజుకుంటుందని ట్రంప్ తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ఇన్ఫ్లేషన్ను కంట్రోల్ చేస్తామని.. అందరికీ ఉద్యోగ అవకాశాలు సహా అమెరికన్ల ఆర్థిక పురోగతికి కృషి చేస్తామని చెప్పారు.

### హత్యాయత్నం డెమోక్రాట్ల కుట్రే

తనపై జరిగిన హత్యాయత్నం పూర్తిగా డెమోక్రాట్ల కుట్రేనని ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పించారు. డెమోక్రాట్లు తనను రాజ్యాంగ వ్యతిరేకిగా చెబుతారన్న ఆయన.. వాస్తవానికి తనను అంతమొందించి రాజ్యాంగాన్ని మట్టుపెట్టాలని చూసింది వారేనని పేర్కొన్నారు. 2021 జనవరి 6 ఘటన అమెరికన్లు ఎప్పటికీ మరిచిపోరని.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేశారని కమలా హారిస్ అన్నారు. ఆ ఘటన సమయంలో ట్రంప్ తన వైఖరి సరైనదేనని పునరుద్ఘాటించారు. ఆ దాడిలో పాల్గొన్న వారి పట్ల ప్రభుత్వం న్యాయవ్యవస్థ అమానుషంగా వ్యవహరించడం సరికాదన్నారు. హైతీ నుంచి వచ్చిన వలసదారుల పట్ల డిబేట్లో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. వాళ్లు తమ పెంపుడు జంతువులను కూడా వదలకుండా తింటున్నారంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు.


### కీలకంగా మారిన డిబేట్

మరో రెండు నెలల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి టైంలో వీరిద్దరి మధ్య డిబేట్ కీలకంగా మారనుంది. అయితే, జూన్ నెలాఖరులో జరిగిన డిబేట్ ఫలితంగా బైడెన్ ఎన్నికల ప్రచారం నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో అధ్యక్ష రేసులో కమలా హ్యారిస్ పోటీ పడుతున్నారు. దాదాపు అన్ని సర్వేల్లోనూ ఇద్దరు అభ్యర్థుల మధఅయ హోరాహోరీ పోటీ నెలకొంది. ఎన్నికల ముందు ఇరువురు అభ్యర్థులకు ఈ చర్చ కీలకమైన అవకాశంగా మారింది.

### అనూహ్య పరిస్థితుల్లో బరిలో కమలా హారిస్




ట్రంప్కు ఇప్పటివరకు ఆరుసార్లు డిబేట్లో పాల్గొన్న అనుభవం ఉంది. ఐతే కమలా హారిస్కు ఇదే తొలిసారి. ట్రంప్తో జరిగిన డిబేట్లో ఆకట్టుకోలేక విమర్శలపాలైన జో బైడెన్ వైదొలిగిన తర్వాత అనూహ్య పరిస్థితుల్లో కమలా హారిస్ బరిలో నిలవడంతో ఆమెకు రిహార్సల్స్ చేయడానికి కూడా ఎక్కువ సమయం సరిపోలేదు. ఇంత తక్కువ సమయంలో ఆమె ట్రంప్ వంటి మంచివక్తను ఢీకొట్టడం సాహసమనే చెప్పాలి. ట్రంప్లా కాకుండా హారిస్ గత వారమంతా పాలసీపై దృష్టి సారించారు. ట్రంప్ ధాటిని హారిస్ తట్టుకునేందుకు ఆమె బృందం ఎన్నో చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. ఇప్పటికే డిబేట్పై ఆమెకు అవగాహన కల్పించేందుకు, ఒక మాక్ టెలివిజన్ వేదికను ఏర్పాటు చేసి హారిస్కు శిక్షణ ఇచ్చారు. నిజమైన స్టూడియోలో ఉండే విధంగా పోడియం, లైటింగ్ను తీర్చిదిద్దారు. ట్రంప్ స్థానంలో ఒక సలహాదారు నిలుచుని ఆమెతో వాగ్వాదం చేశారు. ట్రంప్ ధరించిన బాక్సీ సూట్లు, రెడ్ కలర్ టైని ఆ వ్యక్తి ధరించినట్లు తెలిసింది. ఇలా చేయడం వల్ల హారిస్కు ఏబీసీ న్యూస్ స్టూడియో లోపల సౌకర్యంగా ఉంటుందని వారు భావిస్తున్నారు. ట్రంప్ డిబేట్లకు సంబంధించిన పాత వీడియోలను అన్నిటినీ ఆ బృందం సమీక్షించింది. ఎలాంటి సందర్భాల్లో ట్రంప్ ఎలా స్పందించారు. ఎక్కడ దెబ్బతిన్నారు వంటి అంశాల్ని పరిశీలించారు





## రిషభ్ పంత్ చాలా స్ట్రాంగ్ పర్సన్

కాన్ బెర్రా: ఐపీఎల్లో ఢిల్లీ కోచ్గా వ్యవహరించిన రికీ పాంటింగ్ ఆ జట్టు కెప్టెన్, భారత క్రికెటర్ రిషభ్ పంత్పై ప్రశంసల వర్షం కురిపించాడు. మానసికంగా ధృఢమైన వ్యక్తి అంటూ కొనియాడాడు. గత ఐపీఎల్ సీజన్లో పంత్ బరిలోకి దిగుతాడని అనుకోలేదని వ్యాఖ్యానించాడు. పంత్ 2022 డిసెంబర్లో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. దాదాపు 15 నెలల పాటు క్రికెట్కు దూరంగా ఉండిపోయాడు. ఐపీఎల్ 2024 సీజన్లోనే మైదానంలోకి పునరాగమనం చేశాడు. ఆ ఎడిషన్లో ఢిల్లీ కెప్టెన్గా 13 మ్యాచుల్లో 446 పరుగులు చేశాడు.
పంత్ పునరాగమనం అద్భుతం. ఇప్పుడు అతడి కాలును చూస్తే అతను రోడ్డు ప్రమాదానికి గురయ్యాడా? అనిపిస్తుంది. కారు ప్రమాద సమయంలో తన పరిస్థితిని ఇప్పటికీ కథలుగా చెబుతూ ఉంటాడు. శారీరకంగానే కాకుండా మానసికంగానూ పంత్ చాలా ధృఢమైన వ్యక్తి. అసలు గత ఐపీఎల్ సీజన్లో అతడు ఆడతాడని నేను అస్సలు అనుకోలేదు. కానీ, ఐపీఎల్ 2024 ఎడిషన్ ప్రారంభానికి సంవత్సరం ముందే నాకేం కాలేదు. తప్పకుండా ఐపీఎల్లో ఆడతా. ఆందోళన పడొద్దు అని భరోసా ఇచ్చాడు. కానీ, మేం మాత్రం అతడిని ఇంపాక్ట్ ప్లేయర్గా బ్యాటింగ్ వరకు వినియోగించుకోవాలని భావించాం. కానీ, ప్రతి మ్యాచ్లో ఆడాడు.
మా జట్టు తరఫున అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్లోనూ పంత్ మూడో స్థానంలో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు మళ్లీ టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు.

# పారా యోధులు దిగారు

## ఘన స్వాగతం పలికిన అభిమానులు



ఢిల్లీ: పారిస్లో చరిత్రాత్మక ప్రదర్శన చేసిన పారా అథ్లెట్లు స్వదేశానికి చేరుకున్నారు. మంగళవారం వీరికి ఢిల్లీ క్రీడాభిమానులు ఘనస్వాగతం పలికారు. ఇందిరా గాంధీ విమానాశ్రయం వద్ద వేచి ఉన్న వందల మంది అభిమానులు.. పారా అథ్లెట్లు బయటికి రాగానే వారికి మద్దతుగా నినాదాలు చేశారు. అథ్లెట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, అధికారులు కూడా పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకుని స్వాగతం పలికారు. మాకు ఇంత ఘనంగా స్వాగతం పలికినందుకు ధన్యవాదాలు అని పారాలింపిక్స్లో వరుసగా రెండో స్వర్ణం సాధించిన జావెలిన్ త్రోయర్ సుమిత్ అంటిల్ తెలిపాడు. 70.59 మీటర్లతో పారాలింపిక్స్ రికార్డు బద్దలుకొట్టి మరీ సుమిత్ పసిడి సాధించడం విశేషం. తన ప్రదర్శనపై సుమిత్ మాట్లాడుతూ.. సరైన సన్నద్ధతతో దిగితే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. త్వరలోనే 75 మీటర్ల అందుకోవడానికి ప్రయత్నిస్తా. క్రీడల వల్ల కొన్ని రోజులుగా టీ తాగలేదు. ఇప్పుడిక ఇంటికి వెళ్లగానే కుటుంబంతో కలిసి టీ తాగాలి అని చెప్పాడు. రెండు చేతులు లేకపోయినా ఆర్చరీలో నైపుణ్యం సంపాదించి.. పారిస్లో రాకేశ్ కుమార్తో కలిసి మిక్స్ టీమ్ ఈవెంట్లో కాంస్యం గెలిచిన శీతల్ దేవి మాట్లాడుతూ.. నేను వైకల్యం గురించి బాధపడను. ఎప్పుడూ పనితో తీరిక లేకుండా ఉంటా. ఎవరైనా వేదనలో ఉన్నా, వైఫల్యం ఎదుర్కొన్నా పారా అథ్లెట్లను చూసి స్ఫూర్తి పొందవచ్చు అని పేర్కొంది. రికార్డు స్థాయిలో ఈసారి 84 మంది భారత అథ్లెట్లు పారిస్ క్రీడల్లో పోటీ పడగా.. టోక్యోలో 19 పతకాలతో నెలకొల్పిన రికార్డును బద్దలు కొడుతూ 7 స్వర్ణాలు సహా 29 పతకాలు సాధించారు.

**పసిడికి రూ.75 లక్షలు:** పారిస్ పారాలింపిక్స్లో పతకాలు గెలిచిన భారత క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం నజరానాలు ప్రకటించింది. స్వర్ణం గెలిచిన క్రీడాకారులకు రూ.75 లక్షలు.. రజతం సాధిస్తే రూ.50 లక్షలు, కాంస్యానికి రూ.30 లక్షలు ఇవ్వనున్నట్లు క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయ ప్రకటించారు. పారిస్లో పతకాలు గెలిచిన పారా అథ్లెట్లను మంగళవారం ఢిల్లీలో సన్మానించిన సందర్భంగా మంత్రి ఈ మేరకు ప్రకటన చేశారు. 2028 లాస్ ఏంజెలెస్ పారాలింపిక్స్లో భారత్ ఇంకా ఎక్కువ పతకాలు సాధించేలా ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆయన చెప్పారు. 2016లో నాలుగు పతకాలే వచ్చాయి. టోక్యోలో పతకాల సంఖ్య 19కి పెరిగింది. ఈసారి 29 పతకాలు వచ్చాయి. 2028లో ఇంకా ఎక్కువ స్వర్ణాలు, మరిన్ని పతకాలు సాధించేలా అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం అని ఆయన అన్నారు.

## శ్రీజేశ్కు ప్రధాని మోడీ అభినందనలు



ఢిల్లీ: ఇటీవల పారిస్ ఒలింపిక్స్ అనంతరం సీనియర్ గోల్ కీపర్ ఆర్పీ శ్రీజేశ్ ఆటకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. హాకీ ఇండియా జూనియర్ టీమ్ కోచ్గా శ్రీజేశ్ను నియమించింది. ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీజేశ్కు లేఖ రాశారు. ఆ లేఖను తన ఎక్స్లో పోస్ట్ చేసిన శ్రీజేశ్ ఈసందర్భంగా మోదీకి ధన్యవాదాలు తెలిపాడు. నా పదవీవిరమణ సందర్భంగా మోదీ సార్ నుంచి ఈ హృదయపూర్వకమైన లేఖ అందింది. హాకీ నా జీవితం. ఆటకు సేవ చేస్తూనే ఉంటా. భారత్లో హాకీ శక్తివంతంగా మార్చేందుకు కృషి చేస్తా. 2020, 2024 ఒలింపిక్స్లో నాపై నమ్మకం ఉంచిన మోదీ సార్కి ధన్యవాదాలు అని శ్రీజేశ్ పోస్ట్ చేశాడు. మీకు లభించిన వివిధ అవార్డులు, జాతీయ, అంతర్జాతీయ పతకాలు మీ ఔన్నత్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. మీ కెరీర్లో అనేక జ్ఞాపకాలు ఉంటాయి. వాటిని ఒక్క అక్షరంలో చెప్పడం సాధ్యం కాదు. మైదానం వెలుపల మీ వినయం, దయ ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తాయి. మీ అంకితభావం, నిబద్ధతను తరువాతి తరాలను ప్రోత్సహించడంలో సహాయపడుతుందని విశ్వసిస్తున్నా. మీ అద్భుతమైన కెరీర్ను చూసి దేశం గర్విస్తుంది. అందుకు మీకు ధన్యవాదాలు. జూనియర్ కోచ్గా మీరు గొప్పగా రాణించాలని కోరుకుంటున్నాను అని మోదీ లేఖలో పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్లో భారత హాకీ జట్టు కాంస్యం సొంతం చేసుకుంది. ఆ వెంటనే సీనియర్ గోల్ కీపర్ ఆర్పీ శ్రీజేశ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అనంతరం హాకీ ఇండియా పురుషుల జట్టుకు అతడిని ప్రధాన కోచ్గా నియమించింది. అంతేకాకుండా సీనియర్ జట్టు జెర్సీ నంబరు 16కు కూడా రిటైర్మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించింది.

## పీటీ ఉష నుంచి మద్దతే లేదు



ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ ( 2024) ఫైనల్లో అనర్హతకు గురైన వినేశ్ ఫొగాట్ త్రుటిలో పతకం చేజార్చుకున్న సంగతి తెలిసిందే. అయినా, ఆమెకు ఘన స్వాగతం లభించింది. తన అనర్హతపై అప్పీలును కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (కాస్) కొట్టేసింది. రెజ్లింగ్కు వీడ్కోలు చెప్పేసిన వినేశ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో భారత ఒలింపిక్ సంఘంతోపాటు అధ్యక్షురాలు పీటీ ఉషపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తనకు మద్దతు తెలపడంలో తీవ్ర జాప్యం కారణంగానే కాస్లో తీర్పు అనుకూలంగా రాలేదని వ్యాఖ్యానించారు. పీటీ ఉష కేవలం ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసేందుకే వచ్చారని వినేశ్ ( ) విమర్శించారు. నేను ఇక్కడ ఉన్నాను. మీరు నా దగ్గరకు వచ్చి నాకేమీ చెప్పకుండానే ఫొటోలు దిగారు. ఆ తర్వాత వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దానికి క్యాప్షన్గా మేమంతా నీతోనే ఉన్నాం అని పెట్టారనుకోండి. అప్పుడు మీరు నాకు మద్దతుగా ఉన్నట్లా? ఆ రోజు పీటీ ఉష మేడమ్ కూడా నా దగ్గరకు వచ్చి ఫొటో దిగారు. నా ఆరోగ్యం గురించి ఏమీ అడగలేదు. ఆ ఫొటోలను ఆన్లైన్లో పోస్టు చేశారు. ఇదంతా షో కోసమే. అదో పెద్ద రాజకీయం. కాస్లో కేసును నా పేరు మీదనే ఫైల్ చేశా. మామూలుగా అయితే దేశం పేరుతో చేయాల్సిఉంది. కానీ, ప్రభుత్వం, ఐవోఏ నుంచి నాకు మద్దతే లేదు. అసలు వారు మెడల్ను ఎప్పుడో వదిలేసేశారు. హరీశ్ సాల్వే కేసును వాదించేందుకు వచ్చారు. మేమంతా దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున మద్దతు దక్కాల్సింది. కానీ, వారంతా మీడియాకు బైట్లు ఇచ్చే బిజీలో ఉండిపోయారు. దీంతో థర్డ్ పార్టీగానే కాస్లో మేం వాదనలు వినిపించాం. ఇక భారత రెజ్లింగ్ సంఘం అధ్యక్షుడిగా ఇప్పుడున్న సంజయ్సింగ్ నుంచి కూడా సానుకూల ఫలితాలు ఆశించలేం. బ్రిజ్ భూషణ్కు బదులు డమ్మీ క్యాండేట్గా ఉన్నారు. అతడిని మేం విశ్వసించలేం. ఇప్పటికీ బ్రిజ్భూషణ్ ఇంటినుంచే డబ్ల్యూఎఫ్ఐ నడుస్తోంది. ఏదైనా అనుమానం ఉంటే వెళ్లి చెక్ చేసుకోవచ్చు అని వినేశ్ వ్యాఖ్యానించారు.

## ఆల్ రౌండర్గా జట్టులోకి వస్తా



బెంగళూరు: ఐపీఎల్లో అద్భుత ఇన్నింగ్స్తో ఆకట్టుకున్న తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ. ముంబయి ఫ్రాంచైజీ తరఫున దూకుడుగా ఆడుతూ భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. గత పొట్టి కప్ సమయంలోనూ తిలక్ను తీసుకుంటారని అంచనా వేశారు. అయితే, అతడికి ఆ అవకాశం రాలేదు. తాజాగా దులీప్ ట్రోఫీలో ఇండియా జట్టుకు ఎంపికైనప్పటికీ.. తొలి రౌండ్లో ఆడలేకపోయాడు. గురువారం నుంచి రెండో రౌండ్ ప్రారంభం కానుంది. తప్పకుండా తనకు ఛాన్స్ వస్తుందని.. జాతీయ జట్టు సెలక్షన్కు ఇదొక మార్గమని తిలక్ వెల్లడించాడు. దేశవాళీతో పోలిస్తే అంతర్జాతీయ క్రికెట్లో పేస్ కాస్త ఎక్కువగా, వేగంగా ఉంటుందని వ్యాఖ్యానించాడు. బ్యాటింగ్పైనే కాకుండా బౌలింగ్లోనూ తానేంటో నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు.
ఐపీఎల్ సీజన్ నుంచి దేశవాళీ క్రికెట్ వరకు నేను బౌలింగ్పైనా దృష్టిపెట్టా. మరీ ముఖ్యంగా ఎర్ర బంతితో తీవ్రంగా ప్రాక్టీస్ చేశా. ఆల్రౌండర్గా ఎదగాలనేది నా లక్ష్యం. సుదీర్ఘ ఫార్మాట్లో నాణ్యమైన ప్రదర్శన చేస్తే.. తప్పకుండా పరిమిత ఓవర్ల క్రికెట్లోనూ సక్సెస్ కావడానికి వీలుంటుంది. అందుకే, ఇప్పుడు ఎక్కువగా బౌలింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నా. దులీప్ ట్రోఫీ తొలి రౌండ్లో ఆడే అవకాశం రాలేదు. అందుకు నిరుత్సాహపడటం లేదు. దులీప్ ట్రోఫీ భారీ టోర్నీ. జాతీయ జట్టుకు ఎంపికయ్యేందుకు ఇదో చక్కని అవకాశం. దులీప్ ట్రోఫీ (్రా 2024) కోసం నాలుగు జట్లు బరిలో నిలిచాయి. ప్రతిఒక్కరూ తమ టీమ్ గెలించేందుకే ఆడతారు. పరిస్థితికి అనుగుణంగా మార్పులు జరుగుతుంటాయి. ఎవరైనా సరే విజయం కోసం శ్రమిస్తారు. ఇక్కడ రాణిస్తే భారత జట్టులో స్థానం దక్కించుకొనే ఛాన్స్ ఉంటుంది. అందుకే, మైదానంలోకి దిగినప్పుడు నావంతు భాగస్వామ్యం ఉండేలా చూసుకుంటా. కేవలం బ్యాటింగ్లోనే కాకుండా.. బౌలింగ్లోనూ ప్రతిభ చూపిస్తా. దేశవాళీలో మరింత సాధన చేస్తున్నా.
భారత్ తరఫున అంతర్జాతీయ క్రికెట్లో ఆడేటప్పుడు ఎక్కువ పేస్ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. క్రీజ్లో కుదురుకోవడానికి సమయం ఉండదు. త్వరగా పరిస్థితులను అలవర్చుకొని ఆడాలి. దేశవాళీ కంటే వేగంగా ఆడితేనే జాతీయజట్టులో స్థానం సుస్థిరంగా ఉంటుంది. అక్కడ బౌలర్లు, బ్యాటర్లు చాలా పరిణితితో వ్యవహరిస్తారు. ఎంతో అనుభవం కలిగిన ప్లేయర్లు. పరిస్థితికి తగ్గట్టుగా మారిపోతుంటారు. వారిని ఎదుర్కొనేటప్పుడు పూర్తిస్థాయి శక్తియుక్తులను ప్రదర్శించాల్సి ఉంటుంది అని తిలక్ వర్మ వెల్లడించాడు.

## బంగ్లాతో తొలి టెస్టు..

# తుది జట్టుపై బ్రాడ్ హాగ్ అంచనా

### కేఎల్, అక్షర్ తుది జట్టులో ఉండకపోవచ్చు : మాజీ క్రికెటర్



కాన్ బెర్రా: బంగ్లాదేశ్తో తొలి టెస్టు ఆడేందుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 19 నుంచి మొదటి టెస్టు ప్రారంభం కానుండగా.. ఇప్పటికే జట్టును బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. పేసర్లు యశ్ దయాలు, ఆకాశ్ దీప్లకు అవకాశం కల్పించగా.. రిషభ్ పంత్ టెస్టుల్లో పునరాగమనం చేస్తున్నాడు. అయితే.. ఇప్పుడు తుది జట్టులో ఆడే 11 మంది ఆటగాళ్లపైనే చర్చ కొనసాగుతుంది. ఎవరిని ప్లేయింగ్ లోకి తీసుకుంటారు.. ఎవరిని పక్కన పెడతారని చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు మాజీలు తుది జట్టుపై తమదైన అంచనాలు వెలువరుస్తున్నారు.
ఆసీస్ మాజీ ఆటగాడు బ్రాడ్ హాగ్.. బంగ్లాదేశ్తో ఆడే టీమ్ఇండియా తుది జట్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను అంచనా వేసిన జట్టులో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్కు చోటు కల్పించకపోవడం గమనార్హం.
బంగ్లాతో తుది జట్టులోకి నేను ఎవరిని ఎంచుకుంటానంటే.. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ జోడీగా బరిలోకి దిగుతారు. శుభ్మన్ గిల్ మూడో స్థానంలో వస్తాడు. ఇక కోహ్లీ ఆ తర్వాత నంబర్ 4లో బ్యాటింగ్కు దిగుతాడు. రవీంద్ర జడేజా ఆ తర్వాత వస్తాడు. లెఫ్ట్, రైట్ కాంబినేషన్కు ఇది ఉపయోగపడుతుంది. అనంతరం సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ వస్తారు. ఆ తర్వాత బౌలర్లు దిగుతారు అని తన యూట్యూబ్ ఛానల్లో హాగ్ వివరించాడు. ఆస్ట్రేలియా సిరీస్ కోసం టీమ్ఇండియా సిద్ధం కావాలి. అందుకు బంగ్లాదేశ్తో మంచి ఆరంభం లభించాలి. ఇక నా జట్టులో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్కు స్థానం లేదు అని విశ్లేషించాడు.
మరోవైపు బీసీసీఐ సమాచారం ప్రకారం.. సర్ఫరాజ్ఖాన్కు తుది జట్టులో అవకాశం లభించకపోవచ్చని తెలుస్తోంది.
బంగ్లాదేశ్తో సిరీస్ అనంతరం టీమ్ఇండియాకు పెద్ద జట్లతో టెస్టు సిరీస్లు ఉన్నాయి. దీంతో బంగ్లాతో సిరీస్లో ఆటగాళ్ల ప్రదర్శనను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. బంగ్లాతో సిరీస్ అనంతరం టీమ్ఇండియా న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలతో తలపడనుంది.
బంగ్లాదేశ్తో టీమ్ఇండియా రెండు టెస్టులు, మూడు టీ20లు ఆడనుంది. తొలి టెస్టు చెన్నైలో సెప్టెంబర్ 19న ప్రారంభం కానుంది. చివరి టీ20 హైదరాబాద్ వేదికగా అక్టోబర్ 12న జరగనుంది.

**బంగ్లాతో తొలి టెస్టుకు టీమ్ఇండియా జట్టు**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, సిరాజ్, ఆకాశ్ దీప్, బుమ్రా, యశ్ దయాల్.

### వన్డే ప్రపంచ కప్-2023..

## భారత్కు 11,637 కోట్ల ఆదాయం



ముంబయి: గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్నకు భారత్ ఆతిథ్యమిచ్చిన విషయం తెలిసిందే. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ మెగా టోర్నీలో మ్యాచ్లను ప్రత్యక్షంగా వీక్షించడానికి అనేక దేశాల అభిమానుల భారత్కు పోటెత్తారు. ఈ టోర్నీలో వరుస విజయాలతో ఫైనల్కు చేరిన టీమ్ఇండియా .. చివరి మెట్టుపై బోల్తాపడి రన్నరప్తో సరిపెట్టుకుంది. ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. వన్డే ప్రపంచకప్ ద్వారా భారత ఆర్థిక వ్యవస్థకు 11,637 కోట్ల ఆదాయం సమకూరిందని ఐసీసీ వెల్లడించింది. మ్యాచ్లకు ఆతిథ్యం ఇచ్చిన నగరాల్లో టూరిజం, వసతి, ప్రయాణం, రవాణా, ఆహారం, పానీయాల అమ్మకాల ద్వారా 861.4 మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చినట్లు తెలిపింది. ప్రపంచకప్ వల్ల ఆతిథ్య రంగంలో ప్రత్యక్షంగా సుమారు 48,000 కంటే ఎక్కువమంది పార్ట్ టైమ్, ఫుల్ టైమ్ ఉద్యోగావకాశాలు పొందారని ఐసీసీ పేర్కొంది.



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై గురించి ఈ జనరేషన్‌కి కొద్దిగా తక్కువ తెలుసుంటుంది. నాటకం నుంచి చాలా గొప్ప నటులు సినిమా రంగాన్ని ఏలారు. నాటకం అమ్మలాం

# ఉత్సవం కాన్సెప్ట్ చాలా నచ్చింది అనిల్ రావిపూడి

సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో టీం ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. ఉత్సవం సినిమా కాన్సెప్ట్ చెప్పినపుడే నాకు బాగా నచ్చింది. నాటకరంగం, రంగస్థలం బ్యాక్ డ్రాప్‌లో డైరెక్టర్ అర్జున్ సాయి చాలా బ్యూటీఫుల్‌గా స్క్రిప్ట్ చేశారు. నాటకం టింది. సినిమా ఆ అమ్మ నుంచి జన్మ తీసుకున్న బిడ్డలాంటింది. మీ కష్టానికి తగిన ఫలితం రావాలి. దర్శక నిర్మాతలకు నా స్పెషల్ విషెస్. దిలీప్ కి ఇది ఫస్ట్ ఫిల్మ్. విష్ యూ ఆల్ ది బెస్ట్. రెజీనా మంచి రోల్స్ చేస్తుంటారు. ఇది మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. అనూప్ మ్యూజిక్ అంటే నాకు ఇష్టం. బ్రహ్మానందం గారి గ్లింప్స్ చూసి షాక్ అయ్యాను. ఆయన్ని ఇంకా మంచి మంచి పాత్రల్లో మనం ఉపయోగించుకోవాలి. రాజేంద్రప్రసాద్ గారు నాకు ఇష్టమైన నటులు. ఉత్సవం పోస్టర్ చూస్తుంటే చాలా హ్యాపీగా వుంది. ఇందులో వుండే దాదాపు అందరి నటులతో వర్క్ చేశాను. టీంలో అందరికీ నా బెస్ట్ విషెస్. ఉత్సవం మంచి విజయోత్సవం జరుపుకోవాలని కోరుంటున్నాను' అన్నారు.

# పాన్ ఇండియా ఫిల్మ్‌లో సంయుక్త



యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 12, ఆయన పరిశ్రమలోకి అడుగుపెట్టి 10 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మైల్ స్టోన్ మూవీగా నిలుస్తోంది. హై బడ్జెట్, అత్యుత్తమ సాంకేతిక విలువలతో మ్యాసీవ్ స్కేల్‌లో ఈ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి డెబ్యూటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, మూన్‌షైన్ పిక్చర్స్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న ఈ చిత్రం బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కి మోస్ట్ ఎక్స్ పెన్సీవ్ మూవీ. సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. 400 ఏళ్ల నాటి గుడి నేపథ్యంలో ఒకల్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సంయుక్త ఫీమేల్ లీడ్‌లో నటిస్తున్నారు. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ సంయుక్త పాత్రను సమీరాగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. గ్లాస్ షెల్ఫ్‌లపై రకరకాల నిర్మాణాలు కనిపిస్తుండగా, ఇంటెన్స్ లుక్స్‌తో కూడిన మోడరన్ అమ్మాయి లుక్‌లో సంయుక్త అద్భుతంగా కనిపించింది.

## 'కళింగ' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను - ఎంపీ రఘునందన్ రావు

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవ వాయు ఇప్పుడు 'కళింగ'తో హీరో మరియు దర్శకుడిగా రాబో తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెప్టెంబర్ 13న విడుదల కాబోతోన్న ఈ చిత్రం ప్రీ రిలీజ్




ఈవెం ట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో... బీజేపీ నేత, ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..లి 'ఎవరు ఎంత బిజీగా ఉన్నా.. రోజంతా ఉన్న అలసటను తీర్చుకోవడానికి సినిమాలు చూడటం అనేది మన కల్చర్‌లో భాగం. కరోనా తరువాత అందరూ ఓటీటీకి అలవాటు పడ్డారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఎక్కువగా ప్రయో గాలు వస్తున్నాయి. చిన్న చిత్రాలు పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ చూస్తే భయపెట్టించేలా ఉన్నాయి. ఈ మూవీ కూడా భారీ విజయాన్ని సాధించాలని కోరుకుంటు న్నాను. ఈ సినిమాను తీసిన ధృవ, నిర్మాతలకు మంచి లాభాలను రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# గోపీచంద్ 'విశ్వం' నుంచి సాంగ్



మాచోస్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు మరింతగా పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మేకర్స్ ఎలక్ట్రిఫైయింగ్, గ్రూవీ నంబర్ మొరాకో మగువాతో మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. చేతన్ భరద్వాజ్ స్కోర్ చేసిన ఈ డైనమిక్ సాంగ్ కు పృథ్వీ చంద్ర, సాహితీ చాగంటి ఎనర్జిట్ వోకల్స్ అందించారు. లైవ్లీ టెంపో, షిఫ్టింగ్ రిథమ్స్ తో సాంగ్ అదిరిపోయింది. రాకేందు మౌళి లిరిక్స్ తెలుగు, ఇంగ్లీష్‌ని అద్భుతంగా బ్లెండ్ చేసింది. గోపీచంద్, కావ్య థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ, ఎలిగెన్స్ డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేశారు. ఎక్సోటిక్ లొకేషన్స్‌లో చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మొరాకో మగువా సాంగ్ మ్యూజిక్ ప్రమోషన్‌లు కు చార్ట్ బస్టర్ స్టార్ట్ ఇచ్చింది.

# మంచి మనసు చాటుకున్న సుప్రీమ్ హీరో సాయి దుర్గతేజ్

సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారు సుప్రీమ్ హీరో సాయిదుర్గతేజ్. ఎన్నో సందర్భాల్లో ఛారిటీ కార్యక్రమాలు చేసి తన మంచి మనసు చాటుకున్నారు. రెండు చేరుకున్న సాయి దుర్గతేజ్ మొదట శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆ తర్వాత అమ్మ అనాథాశ్రమానికి వెళ్లి అక్కడి వారి బాగోగులు అడిగి తెలుసు



తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో ఇబ్బంది పడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందించారు. తాజాగా ఆయన విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి తన విరాళం అందజేశారు. విజయవాడ కున్నారు. అమ్మ అనాథశ్రమానికి 2 లక్షల రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయల విరాళం అందిం చారు. అమ్మ ఆశ్రమానికి సొంత భవనం కట్టిస్తానని 2019లో తన పుట్టినరోజున మాటిచ్చిన సాయి దుర్గతేజ్...చెప్పినట్లుగానే 2021లో బిల్డింగ్ కట్టించి ఇచ్చారు.

# 'బహుశ బాహుశ' సాంగ్



హీరో నారా రోహిత్ ల్యాండ్‌మార్క్ 20వ మూవీ 'సుందరకాండ'తో అలరించడానికి రెడీ అవుతున్నారు. డెబ్యుటెంట్ వెంకటేష్ నిమ్మలపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్ పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజైన టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది.లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఫస్ట్ సింగిల్ బహుశ బహుశ సాంగ్ రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ కిక్ స్టార్ట్ చేశారు. ఈ సాంగ్ నారా రోహిత్ ఫస్ట్ లవ్, తన చిన్ననాటి క్రష్ అయిన శ్రీదేవి విజయ్‌కుమార్ ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. ఫస్ట్ లవ్ ప్రత్యేక అనుభూతిని లవ్లీగా రిఫ్లెక్ట్ చేస్తోంది. ఫ్లూట్, మౌత్ ఆర్గాన్ ఎలిమెంట్స్ కూడిన కంపోజిషన్‌కు స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ తన వోకల్స్ తో జీవం పోశారు, తన వాయిస్‌తో మెస్మరైజ్ చేశారు. శ్రీ హర్ష ఈమాని లిరిక్స్ శ్రీదేవి పట్ల రోహిత్‌కి ఉన్న డీప్ ఫీలింగ్ ని ప్రజెంట్ చేశాయి. ఓవరాల్‌గా, బహుశ బహుశ సాంగ్ మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ ట్రాక్ గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మూవీ విడుదలకు సిద్ధమౌతోంది.

# శర్వాతో సంయుక్త



చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్ కు జోడిగా సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సంయుక్త పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ, పోస్టర్ ద్వారా ఆమె పాత్రను దియాగా పరిచయం చేశారు మేకర్స్. సంయుక్త సంప్రదాయ శాస్త్రీయ నృత్యం చేస్తూ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

# 'భలే ఉన్నాడే'లో స్ట్రాంగ్ విమెన్ క్యారెక్టర్ చేశాను: అభిరామి

యంగ్ హీరో రాజ్ తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్ టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. మనీషా కంద్కూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్ట్రెస్ అభిరామి



విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**వెరీ బిగినింగ్ నుంచి ఇప్పటివరకూ మీ జర్నీ గురించి చెప్పాలంటే ?**

రెండు పదాలలో చెప్పాలంటే.. హ్యాపీ యాక్సిడెంట్ (నవ్వుతూ). నేను ఏదీ ప్లాన్ చేసిన రాలేదు. ఎలాంటి సినీ నేపథ్యం లేదు. అమ్మ నాన్న బ్యాంక్ ఉద్యోగులు. మిడిల్ క్లాస్ అమ్మాయిని. టీవీలో యాంకర్‌గా చేశాను. తర్వాత ఫిల్మ్ ఆఫర్స్ వచ్చాయి. కొన్ని సినిమాలు చేశాను. తర్వాత యుఎస్ వెళ్లి చదువుకున్నాను. పెళ్లి చేసుకొని అక్కడే కొన్నాళ్ళు సెటిల్ అయ్యాను. తిరిగిరావడంలో కూడా ప్లాన్ లేదు. ఇదొక వండర్ ఫుల్ జర్నీ. నచ్చిన వృత్తిలో వున్నాను. నేను చాలా లక్కీ.

**'భలే ఉన్నాడే' మూవీలోకి ఎలా వచ్చారు ?**

మారుతి కాల్ చేసిన ఈ సినిమా, క్యారెక్టర్ గురించి చెప్పారు. తర్వాత డైరెక్టర్ శివసాయి వర్ధన్ కథ, క్యారెక్టర్ చెప్పినపుడు చాలా నచ్చింది. ఇమ్మిడియట్‌గా చేయాలని డిసైడ్ అయ్యాను.

**మీ క్యారెక్టర్ ఎలా వుండబోతోంది ?**

ఇందులో నా క్యారెక్టర్ పేరు గౌరీ. తను బ్యాంక్ ఎంప్లాయ్. అమ్మ నాన్న బ్యాంక్ ఉద్యోగులే కావడంతో ఇది నాకు పర్సనల్ గా కనెక్ట్ అయ్యే క్యారెక్టర్. సింగిల్ మదర్, స్ట్రాంగ్ ప్రిన్సిపల్ వున్న విమెన్ క్యారెక్టర్ నాది. డైరెక్టర్‌గారు మదర్‌తో పాటు ఒక సిస్టర్ లా కనిపించేలా క్యారెక్టర్ ని తీర్చిదిద్దారు. గౌరీ స్ట్రాంగ్ విమెన్. తనలో సీరియస్ నెస్‌తో పాటు హ్యూమర్, ఎమోషన్ వుంటుంది. సినిమా త్రూ అవుట్ నా క్యారెక్టర్ వుంటుంది. మదర్- సన్ రిలేషన్షిప్ సినిమాకి సోల్‌గా వుంటుంది. ఈ సినిమాకి నా క్యారెక్టర్ ఎమోషనల్ యాంకర్ లా వుంటుంది. అలాగే ఈ సినిమాలో సింగీతం, లీలా పాత్రల మధ్య నడిచే కథ కూడా బ్యూటీఫుల్‌గా వుంటుంది.

# 'స్వయంభూ' నుంచి వారియర్‌గా సంయుక్త


హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజెండరీ వారియర్‌గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్-క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్ లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్ హీరోయిన్‌లు గా నటిస్తున్నారు.



సంయుక్త బర్త్ డే. ఆమెకు పుట్టినరోజు శుభాకాం క్షలు తెలియజేస్తూ, ఆమె ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. సంయుక్త ఫస్ట్ లుక్ పోస్టర్ లో విల్లు, బాణాలు పట్టుకుని వారియర్‌గా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ సోషల్ మీడియా వైరల్ అవుతుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం సమకూర్చగా, కెకె సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాకరన్ ప్రొడక్షన్ డిజైనర్.

# బెంగళూరులో రెగ్యులర్ షూటింగ్ "గీతా శంకరం"

ఎస్.ఎస్.ఎం.జి ప్రొడక్షన్స్ పతాకంపై ముఖేష్‌గౌడ ప్రియాంక శర్మ జంటగా రుద్ర దర్శకత్వంలో ప్రముఖ వ్యాపారవేత్త కె. దేవానంద్ నిర్మిస్తున్న ప్రేమకథా కావ్యం 'గీతా శంకరం'. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ బెంగళూరులో జరుపుకుంటున్న ఈ చిత్రం రీసెంట్ గా సాంగ్స్ రికార్డింగ్ కంప్లీట్ చేసుకుంది.ఈ సందర్భంగా నిర్మాత దేవానంద్ మాట్లా డుతూ... కంటెంట్ ఉంటే చిన్న చిత్రం అయినా, పెద్ద చిత్రం అయినా ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ముందుగా కృతజ్ఞతలు. ఒక మంచి కంటెంట్‌తో మా గీత శంకరం సినిమాని నిర్మిస్తున్నాము. ఒక ఎమోషనల్ డ్రామాతో ప్యూర్ లవ్ స్టోరీగా జరిగే కథ ఇది. ఈ సినిమా ప్రస్తుతం బెంగళూరులో షెడ్యూలు జరుపుకుంటుంది. అలాగే మా చిత్రంలోని పాటలన్నిటిని రీసెంట్ గా రికార్డింగ్ చేయడం జరిగింది. ఇదొక మంచి ప్రేమకథా దృశ్య కావ్యం. ప్రతి సన్ని వేశాన్ని అత్యద్భుతంగా తెరకే క్కించడం జరుగుతుంది. త్వరలో లిరికల్ వీడియో ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తున్నాం"అన్నారు.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**